GSTIN-NO:36FKPSI308PIZX
epaper:tmedia.net.in

టి-మీడియా

సామాజికం... ప్రజల పక్షం

మెయిన్ : ఆదివారం- డిసెంబర్ 10-2023 పేజీలు : 4

డిజిటల్ మీడియాలో అగ్రగ్రామిగా ఉన్న స్పాట్ న్యూస్ స్పీడ్‌గా అందించే టీ-మీడియాలో పనిచేయడానికి, జిల్లా, నియోజక వర్గ, మండల ఇంచార్జీలు, విలేకరులు కావలెను.

విలేకరులు కావలెను.

Regd. No. 100/20

అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత

కొత్తవారికి అవకాశం ఉంటుంది.

ఆసక్తి కలవారు తమ వివరాలను క్రింది నెంబర్లకు పంపండి

8500515365, 7382990365, 8919710365

సైనిక వితంతువు'ల్లో పంజాబ్ టాప్

టీ మీడియా, డిసెంబర్ 9,న్యూఢిల్లీ :

దేశ రక్షణలో భాగంగా ఎంతో మంది సైనికులు తమ ప్రాణాల్ని కోల్పోతారు. అయితే ప్రమాదవశాత్తూ సైనికులు తమ వృత్తిలోనే ప్రాణాలు కోల్పోవడం వల్ల.. వారి భార్యలు చిన్న వయసులోనే వితంతువులవుతారు. దేశవ్యాప్తంగా 'సైనిక వితంతువుల' సంఖ్య 6,98,252 మంది ఉన్నారని రక్షణమంత్రిత్వ శాఖ శుక్రవారం లోక్‌సభకు తెలియజేసింది. దేశవ్యాప్తంగా ఆరు లక్షల మంది సైనిక వితంతువులు ఉంటే.. అందులో సగం మంది దాదాపు మూడు లక్షల మంది ఉత్తరాది రాష్ట్రాల్లోనే ఉన్నారు. పంజాబ్, హర్యానా, హిమాచల్ ప్రదేశ్, జమ్మూ అండ్ కాశ్మీర్, రాజస్థాన్, ఉత్తరాఖండ్, ఢిల్లీ, చండీగఢ్ రాష్ట్రాల్లో 2,99,314 ఉన్నారని రక్షణ మంత్రిత్వశాఖ పేర్కొంది. ఇక సైనిక వితంతువులు అత్యధికంగా ఉన్న రాష్ట్రాల్లో పంజాబ్

టాప్‌లో ఉంది. ఒక్క పంజాబ్ రాష్ట్రంలోనే మాజీ సైనికుల వితంతువుల సంఖ్య 74,253 నమోదైనట్లు రక్షణ మంత్రిత్వశాఖ తెలిపింది. అంటే దాదాపు ఈ ఒక్క రాష్ట్రంలోనే 10.63 శాతం మంది వితంతువులు ఉన్నట్లు లెక్క. ఇక పంజాబ్ తర్వాత కేరళ రెండో స్థానంలో నిలిచింది. కేరళలో 69,507 మంది సైనిక వితంతువులు ఉన్నారు. ఉత్తర ప్రదేశ్, 68,815 మంది, హర్యానా 53,546 మందితో ఆరోస్థానంలో నిలిచింది. ఉత్తరాఖండ్ 48,924, రాజస్థాన్ 44,665, హిమాచల్ ప్రదేశ్ 39,367, జమ్మూ అండ్ కాశ్మీర్ 21,890, ఢిల్లీ 14,029, చండీగఢ్ 2,640మంది సైనిక వితంతువులున్నారని రక్షణ మంత్రిత్వశాఖ పేర్కొంది., మాజీ సైనికుల వితంతువుల సంక్షేమం గురించి ఎన్‌సిపి ఎంపీ సునీల్ దత్తాత్రే తత్కరే అడిగిన ప్రశ్నకు .. రక్షణ శాఖా సహాయ మంత్రి అజరు భట్ జవాబిచ్చారు. 'సైనిక వితంతువులు కుటుంబ పెన్షన్‌కు అర్హులు. వీరికందించే పెన్షన్ ప్రతి ఐదేళ్లకూ వన్ ర్యాంక్ వన్ పెన్షన్ (ఓఆర్‌ఓపి) కింద సవరించబడుతుంది. అలాగే కుటుంబ పెన్షన్ కూడా ప్రతి ఆరు నెలల తర్వాత సవరించబడే డియర్‌నెస్ రిలీఫ్‌తో ముడిపడి ఉంటుంది. 2022లో మరణించిన రక్షణ సిబ్బందిలో 32 మంది వితంతువులకు కారుణ్య నియామకాలు మంజూరు చేయబడ్డాయని అజరుభట్ లోక్‌సభకు తెలిపారు.

101 మంది ఎమ్మెల్యేలు

ప్రమాణ స్వీకారం

మొదట సీఎం రేవంత్ రెడ్డి, తర్వాత భట్టి విక్రమార్క మంత్రులు

టీ మీడియా, డిసెంబర్ 9, హైదరాబాద్ :

తెలంగాణ మూడో అసెంబ్లీ కొలువుదీరింది. శనివారం ఉదయం 11 గంటలకు శాసనసభ సమావేశాలు ప్రారంభమయ్యాయి. ప్రొటెం స్పీకర్ అక్బరుద్దీన్ ఒవైసీ.. ఎమ్మెల్యేల చేత ప్రమాణస్వీకారం చేయించారు. మొదట సీఎం రేవంత్ రెడ్డి, ఆ తర్వాత మంత్రులు భట్టి విక్రమార్క, సీతక్క, శ్రీధర్ బాబు, జూపల్లి కృష్ణారావు, కొండా సురేఖ, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, పొన్నం ప్రభాకర్, తుమ్మల నాగేశ్వర్ రావు ప్రమాణం చేశారు. అనంతరం ఎమ్మెల్యేలు ప్రమాణస్వీకారం చేశారు. కాంగ్రెస్ ఎమ్మెల్యేలు 61 మంది, బీఆర్ఎస్ నుంచి 32 మంది, ఎంఐఎం నుంచి ఆరుగురు, సీపీఐ నుంచి ఒకరు ఎమ్మెల్యేగా ప్రమాణం చేశారు. ప్రొటెం స్పీకర్‌తో కలిపి మొత్తం 101 మంది ప్రమాణం చేశారు.

ప్రమాణం చేసిన కాంగ్రెస్ ఎమ్మెల్యేలు వీరే..

రేవంత్ రెడ్డి, భట్టి విక్రమార్క, సీతక్క, శ్రీధర్ బాబు, జూపల్లి కృష్ణారావు, కొండా సురేఖ, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, పొన్నం ప్రభాకర్, తుమ్మల నాగేశ్వర్ రావు, చిట్టెం పర్ణికా రెడ్డి, మట్టా రాగమయి, పద్మావతి రెడ్డి, యశస్విని రెడ్డి, ఆది శ్రీనివాస్, ఆది నారాయణ, అడ్లూరి లక్ష్మణ్ కుమార్, అనిరుధ్ రెడ్డి, మనోహర్ రెడ్డి, బాలు నాయక్ నేనావత్, చిక్కుడు వంశీకృష్ణ, విజయ రమణారావు, దొంతి మాధవరెడ్డి, గడ్డం ప్రసాద్ కుమార్, గడ్డం వినోద్, గండ్ర సత్యనారాయణ రావు, మధుసూదన్ రెడ్డి, బీర్ల ఐలయ్య, రామ్‌చందర్ నాయక్, కేఆర్ నాగరాజు, కే శంకరయ్య, కసిరెడ్డి నారాయణరెడ్డి, కవ్వంపల్లి సత్యనారాయణ, ప్రేమ్ సాగర్ రావు, కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, కోరం కనకయ్య, రాజేశ్ రెడ్డి, కుంభం అనిల్ కుమార్ రెడ్డి, జయవీర్ రెడ్డి, లక్ష్మీకాంతారావు, మదన్ మోహన్ రావు, మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్, మల్ రెడ్డి రంగారెడ్డి, మందుల సామేల్, మేడిపల్లి సత్యం, తుడి మేఘారెడ్డి, మురళీ నాయక్ భుక్యా, మైనంపల్లి రోహిత్, నాయిని రాజేందర్ రెడ్డి, సుదర్శన్ రెడ్డి, పటోళ్ల సంజీవ్ రెడ్డి, పాయం వెంకటేశ్వర్లు, రాందాస్ మాలోత్, రేవూరి ప్రకాశ్ రెడ్డి, రేకులపల్లి భూపతి రెడ్డి, టీ రామ్మోహన్ రెడ్డి, వాకిటి శ్రీహరి, వెడ్మ బొజ్జు, వేముల వీరేశం, గడ్డం వివేక్, యెన్నం శ్రీనివాస్ రెడ్డి.

బీఆర్ఎస్ నుంచి ప్రమాణం చేసింది వీరే..

కోవా లక్ష్మి, లాస్య నందిత, పటోళ్ల సబితా ఇంద్రారెడ్డి, సునీతా లక్ష్మారెడ్డి, అనిల్ జాదవ్, అరికెపూడి గాంధీ, బండారి లక్ష్మారెడ్డి, బండ్ల కృష్ణమోహన్ రెడ్డి, చామకూర మల్లారెడ్డి, చింతా ప్రభాకర్, దానం నాగేందర్, సుధీర్ రెడ్డి, గంగుల కమలాకర్, గూడెం మహిపాల్ రెడ్డి, జగదీశ్ రెడ్డి, కేపీ వివేకానంద, కాలే యాదయ్య, కాలేరు వెంకటేశ్, కల్వకుంట్ల సంజయ్, మాణిక్ రావు, మాధవరం కృష్ణారావు, మాగంటి గోపీనాథ్, మర్రి రాజశేఖర్ రెడ్డి, ముఠా గోపాల్, ప్రశాంత్ రెడ్డి, డాక్టర్ సంజయ్, పోచారం శ్రీనివాస్ రెడ్డి, ప్రకాశ్ గౌడ్, తలసాని శ్రీనివాస్ యాదవ్, తెల్లం వెంకట్రావ్, హరీశ్‌రావు, విజయుడు.

ఎంఐఎం నుంచి ఆరుగురు ప్రమాణం

అహ్మద్ బిన్ అబ్దుల్లా బలాల, జాఫర్ హుస్సేన్, కౌసర్ మెయినుద్దీన్, జుల్ఫీకర్ అలీ, మహ్మద్ మాజీద్ హుస్సేన్, మహ్మద్ మోబిన్.

సీఐపీ నుంచి ఒకరు కూనంనేని సాంబశివరావు.

ఆరు నెలల్లో

7.7 శాతం జిడిపి

ప్రధాని నరేంద్ర మోడీ

టీ మీడియా, డిసెంబర్ 9,న్యూఢిల్లీ : భారతదేశ జిడిపి వృద్ధిరేటు 7.7 శాతానికి చేరువయ్యే అవకాశముందని ప్రధాని నరేంద్ర మోడీ అన్నారు. శనివారం ఢిల్లీలో జరిగిన 'ఇన్ఫినిటీ ఫోరమ్ 2.0' సదస్సులో వీడియో కాన్ఫరెన్సింగ్ ద్వారా ప్రధాని మోడీ ప్రసంగించారు. ఈ సందర్భంగా మోడీ మాట్లాడుతూ.. 'ప్రస్తుత ఆర్థిక సంవత్సరం మొదటి ఆరు నెలల్లో భారత్ జిడిపి వృద్ధి రేటు 7.7కి చేరువయ్యే అవకాశం ఉంది. నేడు ప్రపంచం మొత్తం భారత్‌పైనే ఆశలు పెట్టుకుంది. ఈ ఆర్థిక వృద్ధి గత పది సంవత్సరాల్లో అమలు చేసిన ఆర్థిక సంస్కరణల ప్రతిబింబం. భారత్ నేడు ప్రపంచంలోనే అత్యంత వేగంగా అభివృద్ధి



చెందుతున్న ఫిన్‌టెక్ మార్కెట్‌లలో ఒకటి. జిఐఎఫ్‌టి ఇంటర్నేషనల్ ఫైనాన్షియల్ సర్వీసెస్ సెంటర్ (ఐఎఫ్ఎస్‌సి) దాని కేంద్రంగా అభివృద్ధి చెందుతోంది.' అని అన్నారు. ఇక ఈ సదస్సునుద్దేశించి ఆయన మాట్లాడుతూ.. 'గుజరాత్ ఇంటర్నేషనల్ ఫైనాన్స్ టెక్ (జిఐఎఫ్‌టి) సిటీని కొత్త యుగం ప్రపంచ ఆర్థిక, సాంకేతిక సేవల ప్రపంచ నాడీ కేంద్రంగా మార్చాలని తమ ప్రభుత్వం కోరుకుంటుందని ఆయన అన్నారు. అలాగే గ్రీన్ క్రెడిట్స్ కోసం మార్కెట్ మెకానిజంను అభివృద్ధి చేయడంపై తమ ఆలోచనలను పంచుకోవాలని ఆయన నిపుణులను కోరారు.

రైతుబంధు ఎప్పుడు

జమ చేస్తారు..?

మాజీ మంత్రి హరీశ్‌రావు

టీ మీడియా, డిసెంబర్ 9, హైదరాబాద్ : అధికారం పక్షమైనా.. ప్రతిపక్షమైనా ఎప్పటికీ తాము ప్రజల పక్షాన నిలబడుతాము అని మాజీ మంత్రి హరీశ్‌రావు తేల్చిచెప్పారు. అధికారంలోకి వచ్చాక డిసెంబర్ 9వ తేదీన రైతు బంధు కింద రూ. 15 వేలు ఇస్తామని చెప్పారు ఎప్పుడు రైతు బంధు ఇస్తారో చెప్పాలని హరీశ్‌రావు డిమాండ్ చేశారు. అసెంబ్లీలోని మీడియా పాయింట్ వద్ద హరీశ్‌రావు మీడియాతో మాట్లాడారు. కొత్తగా ప్రమాణ స్వీకారం చేసిన ఎమ్మెల్యేలందరికీ శుభాకాంక్షలు. రైతాంగం అంతా రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయం కోసం వేచి చూస్తోందని తెలిపారు. వడ్లు అమ్ముకొకండి.. తాము బోనస్‌తో వడ్లు కొనుగోలు చేస్తామని కాంగ్రెస్ నేతలు ఎన్నికల ప్రచారంలో చెప్పారు. అధికారంలోకి వచ్చారు.. రూ. 500 బోనస్‌తో వడ్లు ఎప్పుడు కొంటారో చెప్పాలని డిమాండ్ చేశారు. అంతేకాకుండా మిగ్‌జాం తుపాను కారణంగా కొన్ని చోట్ల వడ్లు తడిశాయని, అలాంటి రైతులను ఆదుకోవాలని హరీశ్‌రావు కోరారు.

బీఆర్ఎస్ఎల్పీ లీడర్‌గా...

కేసీఆర్ ఏకగ్రీవ ఎన్నిక

టీ మీడియా, డిసెంబర్ 9, హైదరాబాద్ : బీఆర్ఎస్ శాసనసభాపక్ష నేతగా ఆ పార్టీ అధినేత కేసీఆర్ ఎన్నికయ్యారు. పార్టీ సీనియర్ నాయకులు కె.కేశవరావు అధ్యక్షతన శనివారం ఉదయం హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలంతా సమావేశమయ్యారు. ఈ సమావేశంలో మాజీ స్పీకర్ పోచారం శ్రీనివాస్ రెడ్డి.. బీఆర్ఎస్ పార్టీ శాసనసభాపక్ష నేతగా పార్టీ అధినేత కేసీఆరే ఉండాలని ఏకవాక్య తీర్మానం ప్రవేశపెట్టారు. ఈ తీర్మానాన్ని ఎమ్మెల్యేలు బలపరిచారు. బీఆర్ఎస్ఎల్పీ లీడర్‌గా పార్టీ అధినేత కేసీఆర్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. తెలంగాణ రాష్ట్ర మూడో అసెంబ్లీ మొదటి సమావేశాలు ఉదయం 11 గంటలకు ప్రారంభం కానున్నాయి. సభలో ఇటీవల జరిగిన ఎన్నికల్లో గెలిచిన ఎమ్మెల్యేల ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమం ఉన్న నేపథ్యంలో బీఆర్ఎస్ పార్టీ ప్రజాప్రతినిధులు సమావేశమై పార్టీ విధివిధానాలు, అభ్యర్థుల ప్రవర్తనా నియమావళి, సమావేశంలో అనుసరించాల్సిన వ్యూహం తదితర అంశాలపై చర్చించారు.

ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు...

ఉచిత ప్రయాణం..

ప్రారంభించిన సీఎం రేవంత్

టీ మీడియా, డిసెంబర్ 9, హైదరాబాద్ : తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల వేళ ఇచ్చిన ఆరు గ్యారెంటీలను 100 రోజుల్లో అమలు చేస్తామని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. ఆరు గ్యారెంటీల్లో భాగంగా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యానికి నిర్దేశించిన మహాలక్ష్మి పథకాన్ని, ఆరోగ్య శ్రీ పరిమితిని రూ. 10 లక్షలకు పెంచే మరో పథకాన్ని సీఎం శనివారం అసెంబ్లీ వేదికగా ప్రారంభించారు. మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కోసం జీరో చార్జీ టికెట్‌ను సీఎం ఆవిష్కరించారు. ఆరోగ్య శ్రీ లోగో, పోస్టర్‌ను కూడా ఆవిష్కరించారు. అనంతరం తెలంగాణ ప్రభుత్వం తరపున బాక్సర్ నిఖత్ జరీన్‌కు రూ. 2 కోట్ల చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రొటెం స్పీకర్ అక్బరుద్దీన్ ఒవైసీ, మంత్రులు, ఎమ్మెల్యేలు, సీఎస్ శాంతి కుమారి, ఆర్టీసీ ఎండీ సజ్జనార్‌తో పాటు పలువురు అధికారులు

పాల్గొన్నారు. అసెంబ్లీ ఆవరణ నుంచి ట్యాంక్‌బండ్ అంబేద్కర్ విగ్రహం వరకు సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు, ఎమ్మెల్యేలు ఆర్టీసీ బస్సులో ప్రయాణించారు.

ఉగ్రవాద కుట్ర కేసులో

13 మంది అరెస్టు

టీ మీడియా, డిసెంబర్ 9, పూణే : మహారాష్ట్రలోని పూణేలో ఐసిస్ ఉగ్రవాద కుట్ర కేసులో మొత్తం 13 మందిని నేషనల్ ఇన్వెస్టిగేషన్ ఏజెన్సీ శనివారం అరెస్టు చేసింది. కర్ణాటక, మహారాష్ట్రలలోని 44ప్రాంతాల్లో ఎన్.ఐ.ఏ సోదాల చేస్తున్న క్రమంలో ఈ అరెస్టులు జరిగినట్లు సమాచారం. మహారాష్ట్ర, కర్నాటక పోలీసు బలగాల సమన్వయంతో ఉగ్రవాద నిరోధక

సంస్థ అధికారులు ఆయా ప్రాంతాల్లో దాడులు చేశాయని తెలుస్తోంది. కర్ణాటకలో ఒక చోట, పూణేలో 2, థానే రూరల్‌లో 31, థానే నగరంలో 9, భయందర్‌లో ఒక చోట ఇలా మొత్తం 44ప్రాంతాల్లో ఉదయం నుంచి ఏజెన్సీ అధికారులు సోదాలు చేసినట్లు సమాచారం. ఈ కేసు అల్-ఖైదా మరియు ఐసిస్‌తో సహా నిషేధిత ఉగ్రవాద సంస్థల భావజాలంతో ప్రేరేపితమై ఉగ్రవాద ముఠాను ఏర్పాటు చేసిన నిందితులు, వారి సహచరులు పన్నిన కుట్రకు సంబంధించిందిగా తెలుస్తోంది.

డిజిటల్ మీడియాలో అగ్రగ్రామిగా ఉన్న స్పాట్ న్యూస్ స్పీడ్‌గా అందించే టీ-మీడియాలో పనిచేయడానికి, జిల్లా, నియోజక వర్గ, మండల ఇంచార్జీలు, విలేకరులు కావలెను.

విలేకరులు కావలెను.

Regd. No. 100/20

అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత

కొత్తవారికి అవకాశం ఉంటుంది.

ఆసక్తి కలవారు తమ వివరాలను క్రింది నెంబర్లకు పంపండి

8500515365, 7382990365, 8919710365

ఒవైసీ ప్రొటెం స్పీకర్‌గా ఎమ్మెల్యే

అక్బరుద్దీన్ ప్రమాణ స్వీకారం

టీ మీడియా, డిసెంబర్ 9, హైదరాబాద్ : ఎంఐఎంకు చెందిన చాంద్రాయణగుట్ట ఎమ్మెల్యే అక్బరుద్దీన్ ఒవైసీ ప్రొటెం స్పీకర్‌గా శనివారం ప్రమాణ స్వీకారం చేశారు. రాజ్‌భవన్‌లో ఈరోజు ఉదయం 8.30 గంటలకు గవర్నర్ తమిళిసై.. అక్బరుద్దీన్‌తో ప్రమాణం చేయించారు. సాధారణంగా

సీనియర్ సభ్యులకు ప్రొటెం స్పీకర్ బాధ్యతలను అప్పగిస్తుంటారు. ఇందులో భాగంగా ఆ బాధ్యతలు నిర్వహించాలని అక్బరుద్దీన్‌ను కోరగా అందుకాయన అంగీకరించారు. ప్రొటెం స్పీకర్ ప్రమాణ స్వీకారం కార్యక్రమానికి సిఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్కతో మాజీ స్పీకర్ పోచారం శ్రీనివాస్‌రెడ్డి ఇతర పార్టీల ఎమ్మెల్యేలు హాజరయ్యారు. ఈరోజు ఉదయం 11 గంటలకు కొత్తగా ఎన్నికైన ఎమ్మెల్యేలు శాసనసభలో ప్రమాణ స్వీకారం చేయనున్నారు. ప్రొటెం స్పీకర్‌గా అక్బరుద్దీన్ వారితో ప్రమాణం చేయించనున్నారు.

బస్సులలో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం

- జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్

టీ మీడియా, డిసెంబర్ 9, వనపర్తి బ్యూరో :

వనపర్తి జిల్లా రాజీవ్ ఆరోగ్య శ్రీ, మహాలక్ష్మి ఉచిత బస్సు ప్రయాణం పథకాలను ప్రారంభించిన వనపర్తి జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్.శనివారం హైదరాబాదులో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఆరు గ్యారంటీల హామీలలోని మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రాజీవ్ ఆరోగ్యశ్రీ వైద్య సహాయం పథకాలను లాంఛనంగా ప్రారంభించారు. అనంతరం శనివారం వనపర్తి జిల్లా కేంద్రంలో రాష్ట్ర ప్రభుత్వ ఆరు గ్యారెంటీల హామీలలోని రెండు హామీలు ఒకటి రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకంలో భాగంగా పది లక్షలతో వైద్యం పథకాన్ని జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి వద్ద పోస్టర్ను విడుదల చేసి ప్రారంభించిన జిల్లా కలెక్టర్. రెండవది మహాలక్ష్మి పథకం మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యాన్ని జెండా ఊపి ప్రారంభించిన జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకాన్ని 10 లక్షల రూపాయల వరకు పెంచారని, దీంతో పేదలందరికీ 10 లక్షల వరకు అన్ని ప్రభుత్వ, ప్రైవేటు, కార్పొరేట్ ఆసుపత్రులలో ఉచిత వైద్యం అమలవుతుందన్నారు. ఇంతకు ముందు ఆరోగ్య శ్రీ లో 5 లక్షలు వరకు ఉన్న వైద్య సదుపాయాన్ని 10 లక్షల వరకు పెంచటం వల్ల పేద కుటుంబాలకు ఎంతగానో అండగా ఉంటుందని అన్నారు. రాష్ట్రంలోని అన్ని రాజీవ్ ఆరోగ్య శ్రీ ఎంపనల్డ్ ఆసుపత్రులలో తక్షణమే అమల్లోకి వస్తుందని సూచించారు. రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం అమలులో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అమలు జరిగేలా పటిష్ట చర్యలు చేపట్టామని తెలియజేశారు. తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ ద్వారా రాష్ట్రంలోని మహిళలకు మహాలక్ష్మి పథకం కింద ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని శనివారం నుండి అమలులో ఉంటుందని ఈ అవకాశాన్ని మహిళలు సద్వినియోగపరుచుకోవచ్చు అన్నారు. ఆర్టీసీ బస్సులలో తెలంగాణ రాష్ట్ర పరిధిలో పల్లె వెలుగు, ఎక్స్ప్రెస్, సిటీ ఆర్డినరీ, మెట్రో ఎక్స్ప్రెస్ బస్సులలో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం ఉంటుందని అన్నారు. మహిళలు బస్సులలో ప్రయాణానికి తమ ఆధార్ కార్డును చూయించి తమ గమ్యస్థానాలకు ఉచితంగా ప్రయాణాలు సాగించవచ్చని సూచించారు. ఈ కార్యక్రమంలో డిఎంహెచ్ఓ జయ చంద్ర మోహన్, అడిషనల్ డిఎంహెచ్ఓ సాయినాథ్ రెడ్డి, సూపర్డెంట్ నరేందర్, వైద్యాధికారులు, మున్సిపల్ కమిషనర్ విక్రమసింహా, వనపర్తి డిపో మేనేజర్ వి.వేణుగోపాల్, అధికారులు అవినాష్, కౌన్సిలర్ బ్రహ్మం చారి, సుమిత్రా యాదగిరి, జయ సుధా, చిర్ల సత్యం, వెంకటేష్, చీరల చందర్, కిరణ్ కుమార్ అసిస్టెంట్ మేనేజర్ దేవేందర్ గౌడ్, ఆర్టీసీ సిబ్బంది పాల్గొన్నారు.

ఇంటి నుంచి ఓటు హక్కు

- వినియోగించుకున్న 3.30 లక్షల మంది ఓటర్లు

టీ మీడియా, డిసెంబర్ 9, న్యూఢిల్లీ :

వికలాంగులు, 80 ఏండ్లు పైబడిన ఓటర్లకు ఇంటి నుంచే ఓటు వేసేందుకు కేంద్ర ఎన్నికల సంఘం వెసులుబాటు కల్పించిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో 11 రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల్లో 3.30 లక్షల మంది వికలాంగులు, 80 ఏండ్ల పైబడిన వారు ఇంటి నుంచి తమ ఓటు హక్కును వినియోగించుకున్నట్లు అధికారులు తెలిపారు. ఇందులో 2.6 లక్షల మంది సీనియర్ సిటిజెన్లు(80 ఏండ్లు పైబడిన వారు), 70 వేల మంది వికలాంగులు ఉన్నట్లు అధికారులు పేర్కొన్నారు. ఈ ఓటర్లంతా బ్యాలెట్ పేపర్ ద్వారా ఓటు వేశారని తెలిపారు.ఇటీవల ఎన్నికలు జరిగిన మధ్యప్రదేశ్, ఛత్తీస్గఢ్, మిజోరం, రాజస్థాన్, తెలంగాణ రాష్ట్రాలతో పాటు గుజరాత్, హిమాచల్ ప్రదేశ్, మేఘాలయ, నాగాలాండ్, త్రిపుర, కర్ణాటక రాష్ట్రాల్లో హోం ఓటింగ్ సదుపాయం కల్పించామన్నారు. ప్రజాస్వామ్యంలో వజ్రాయుధమైన ఓటు హక్కును వినియోగించుకున్న 2.5 లక్షల మంది సీనియర్ సిటిజెన్లకు ఎన్నికల కమిషన్ కృతజ్ఞతలు తెలుపుతూ లేఖలు రాసింది.

ఏడుగురు ప్రభుత్వ సలహాదారుల నియామకాలు రద్దు

టీ మీడియా, డిసెంబర్ 9, హైదరాబాద్ :

సీఎంగా రేవంత్ రెడ్డి బాధ్యతలు చేపట్టాక తనదైన మార్కులో పాలన ప్రారంభించారు. సీఎంగా ప్రమాణస్వీకారం చేసిన రోజే సచివాలయానికి వచ్చారు. విద్యుత్ శాఖపై సమీక్షలు చేశారు. తాజాగా..ఏడుగురు ప్రభుత్వ సలహాదారుల నియామకాలను రద్దు చేశారు. దీనికి సంబంధించి చీఫ్ సెక్రటరీ ఉత్తర్వులు జారీ చేశారు.వీరిలో తెలంగాణ మాజీ సీఎం సోమేశ్ కుమార్, చెన్నమనేని రమేశ్, రాజీవ్ శర్మ, అనురాగ్ శర్మ, ఏకే ఖాన్,జీఆర్ రెడ్డి, ఆర్. శోభల నియామకాలు రద్దు చేసింది తెలంగాణ ప్రభుత్వం. కాగా..గత ప్రభుత్వం అంటే బీఆర్ఎస్ ప్రభుత్వ హాయంలో నియమితులైన ప్రభుత్వ సలహాదారులను కాంగ్రెస్ ప్రభుత్వం రద్దు చేసింది. రేవంత్ రెడ్డి ప్రభుత్వం రద్దు చేస్తు ఉత్తర్వులు జారీ చేసింది.

సోనియా గాంధీ కి జన్మదిన శుభాకాంక్షలు

టీ మీడియా, డిసెంబర్ 9, రేవల్లి :

గోపాల్ పేట మండలంలోని బుద్ధార%శీ% గ్రామంలో సోనియా గాంధీ 78వ పుట్టిన రోజు సందర్భంగా అమ్మ జన్మదిన శుభాకాంక్షలు ప్రెసిడెంట్ చంద్రయ్య ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు మహిళలు అందరూ ఘనంగా నిర్వహించారు. అంతే కాకుండా ఆరు గ్యారంటీ లలో ఒకటైన మహాలక్ష్మి పథకం మహిళలకు ఉచిత ప్రయాణం శనివారం మొదలు కావడంతో కేకు కట్ చేసి ఈ యొక్క కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో పెంటారావు, ఎల్లగౌడు, సంఘం రవి, నరేందర్, శ్రీకాంత్, జహీర్,మధు, పీట్యా నాయక్, శంకర్ నాయక్, రవి నాయక్, తదితరులు పాల్గొన్నారు.

మహానందిలో ఇన్కమ్ టాక్స్ అడిషనల్ కమిషనర్ మహిధర్ పూజలు

టీ మీడియా, డిసెంబర్ 9, మహానంది:

మహానంది పుణ్యక్షేత్రంలో వెలిసిన శ్రీ కామేశ్వరి దేవి సహిత మహానందీశ్వర స్వామి వారిని ఇన్కమ్ టాక్స్ అడిషనల్ కమిషనర్ వీసీ. మహిధర్ కుటుంబ సభ్యులకు శనివారం స్వామి అమ్మవార్ల ను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించుకున్నారు. వీరికి ఆలయ మర్యాదలతో ఆలయ ఈవో కాపు చంద్రశేఖర్ రెడ్డి స్వాగతం పలికారు. స్వామి అమ్మవార్లకు కుంకుమార్చన అభిషేకం పూజలు నిర్వహించుకున్నారు. ఈవో శేష వస్త్రంతో సత్కరించగా, వేద పండితులు వేద ఆశీర్వచనాలు చేసి, తీర్థ ప్రసాదాలు అందజేశారు. అనంతరం మహానందిలో ప్రతినిత్యం భక్తుల కోసం నిర్వహిస్తున్న నిత్యాన్నదానానికి రూ.5000 రూపాయలు విరాళంగా అందజేశారు.వీరి వెంట సంధ్యాల అసిస్టెంట్ కమీషనర్ శ్రీధర్ పాల్గొన్నారు.

సోనియా గాంధీ చిత్రపటానికి పాలాభిషేకం

టీ మీడియా, డిసెంబరు 9, వనపర్తి బ్యూరో :

వనపర్తి మండలంలోని కదుకుంట్ల గ్రామం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కార్యకర్తలు , నాయకులు తెలంగాణ ఇచ్చిన సోనియా గాంధీ 77వ జయంతి సందర్భంగా సోనియా గాంధీ చిత్రపటానికి పాలా భిషేకంతో చేశారు. ఈ యొక్క వేడుకకు మండల అధ్యక్షుడు. నక్క రవికిరణ్ యాదవ్, గ్రామ అధ్యక్షుడు రాములు గౌడ్, కాంగ్రెస్ సీనియర్ కార్యకర్త చిలుక బాలరాజు సాగర్, సత్యనారాయణ గౌడ్, ఆడం శివకుమార్, మాజీ సర్పంచ్ వారాల దేవేంద్రం, బొజ్జన్న గౌడ్, చికెన్ నాగన్న తదితరులు పాల్గొన్నారు.

మంత్రిపై ఆరోపణలు చేసిన వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలి

టీ మీడియా, డిసెంబర్ 9, వనపర్తి బ్యూరో :

అనుమతి లేకుండా ఎమ్మేల్యే క్యాంప్ కార్యాలయంలోకి వెళ్ళి మాజీ మంత్రి పై నిరాధార ఆరోపణలు చేసిన రాచాల యుగెంధర్ గౌడ్పై కేసు నమోదు చేయాలని సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ వారికి బీఆర్ఎస్ నాయకులు వినతిపత్రం అందజేశారు. శుక్రవారం కాంగ్రెస్ పార్టీకి చెందిన రాచాల యుగెందర్ అను వ్యక్తి కొంతమంది నాయకులను తీసుకొని ఎటువంటి అనుమతి లేకుండా క్యాంప్ కార్యాలయంలోకి దొరబడి మాజీ మంత్రిని దూషిస్తూ క్యాంప్ కార్యాలయంలో ఉన్న ప్రభుత్వ ఫర్నీచర్ మిగితా సామానులు తీసుకువెళ్ళారని ఆరోపిస్తూ పత్రికాముఖంగా మాట్లాడి మాజీ మంత్రి మనోభావాలు దెబ్బతీస్తూ ఆయన కీర్తి ప్రతిష్టలకు భంగం కలిగించేవిధంగా మాట్లాడడం జరిగింది.అదేవిదంగా గతంలో చేసిన నిరాధార ఆరోపణలను మళ్ళీ మళ్ళీ గుర్తు చేస్తూ ప్రజలను మభ్యపెట్టి రాజకీయలబ్ధి కోసం మాజీ మంత్రి వ్యక్తిగత ప్రతిష్టకు భంగం కలిగించినారు. అసలు యుగంధర్ గౌడ్ ఏ హోదాతో ఎమ్మేల్యే క్యాంపు కార్యాలయంలోకి వెళ్ళారో అక్కడికి వెళ్ళి పోలీసు వ్యవస్థను కూడా కించపరుస్తూ మాట్లాడడం జరిగింది. అధికారులు ప్రభుత్వ సామాను ఏది కూడా మాజీమంత్రి తీసుకువెళ్ళలేదని చెబుతున్నప్పటికీ వ్యక్తిగత ప్రచారం కోసం శాంతిభద్రతలకు భంగం కలిగించినారు. కాబట్టి ఇట్టి విషయముపై తగు విచారణ జరిపించి అతనిపై కేసు నమోదు చేసి చట్టరిత్యా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో నందిమల్ల అశోక్, టిఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా కన్వీనర్, వాకిటి శ్రీధర్ మున్సిపల్ వైస్ చైర్మన్, బండార్ కృష్ణ, కోళ్ల వెంకటేష్, మహేష్, గంధం పరంజ్యోతి ప్రధాన కార్యదర్శి, అనపటి. రాము, నిరంజన, కంచె రవి, వెంకటేష్ , రహం తదితరులు పాల్గొన్నారు.

గాంధీభవన్‌లో సోనియాగాంధీ పుట్టినరోజు వేడుకలు

టీ మీడియా, డిసెంబర్ 9, హైదరాబాద్ :

శనివారం కాంగ్రెస్ అధినేత్రి సోనియాగాంధీ 78వ పుట్టిన రోజును పురస్కరించుకొని పిసిసి ఆధ్వర్యంలో గాంధీభవన్‌లో ఘనంగా వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సిఎం రేవంత్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఉప ముఖ్యమంత్రి భట్టివిక్రమార్క, మంత్రులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు విచ్చేశారు. 78 కిలోల కేక్‌ను పీసీసీ మాజీ అధ్యక్షుడు వి.హనుమంతరావుతో రేవంత్ కట్ చేయించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ మాట్లాడుతూ %శా% సోనియా గాంధీ పుట్టినరోజునే గతంలో తెలంగాణ ప్రకటన వచ్చిందని గుర్తు చేశారు. ఇచ్చిన మాట ప్రకారం %శా% సోనియా గాంధీ తెలంగాణ ఇచ్చారని చెప్పారు. 6 గ్యారంటీ హామీల్లో రెండింటిని సోనియా పుట్టిన రోజు నుంచి ప్రారంభించాలని నిర్ణయించడం సంతోషకరమన్నారు. కాంగ్రెస్ కార్యకర్తలతో త్యాగం, కష్టంతోనే అధికారంలోకి వచ్చామని, వారి ఆశీస్సులతో తొలిసారి అసెంబ్లీకి వెళుతున్నామని అన్నారు.

ఘనంగా సోనియా గాంధీ పుట్టినరోజు వేడుకలు

టీ మీడియా, డిసెంబర్ 9, వనపర్తి బ్యూరో :

వనపర్తి జిల్లా కేంద్రంలో వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం దగ్గర తెలంగాణ ఇచ్చిన శ్రీమతి సోనియా గాంధీ పుట్టినరోజు వేడుకలు ఘనంగా జరుపుకోవడం జరిగింది. వనపర్తి జిల్లా అధ్యక్షులు రాజేంద్రప్రసాద్ యాదవ్ ఆధ్వర్యంలో సోనియా గాంధీ పుట్టినరోజు సందర్భంగా జిల్లా కార్యాలయం ముందు సోనియా గాంధీ చిత్రపటం ముందు కేక్ కట్ చేసి మహిళలకు కేకు తినిపించడం తినిపించి మహిళలకు శాలువ కప్పి సన్మానం చేయడం జరిగింది.వనపర్తి జిల్లా అధ్యక్షులు రాజేంద్రప్రసాద్ యాదవ్ మాట్లాడుతూ వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీ అభిమానులు అందరు కలిసి తెలంగాణ ఇచ్చిన సోనియా గాంధీ కి వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ తరపునుండి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేస్తూ తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన సందర్భంగా సోనియా గాంధీ పుట్టినరోజు సందర్భంగా సోనియా గాంధీ బహుమతిగా అంకితం చేశారు. శనివారం సోనియాగాంధీ పుట్టినరోజు సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఎలక్షన్ల ముందు ఆరు గ్యారెంటీలు ప్రభుత్వం అమలు చేస్తామని హామీ ఇవ్వడం జరిగింది. కావున తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన సందర్భంగా తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి రెండు పథకాలను అమలు చేయడం జరిగింది. మహిళలకు తెలంగాణ రాష్ట్రంలో ఎక్కడికి వెళ్లిన ఉచితంగా బస్సు ప్రయాణం ఆరోగ్య భీమా 10 లక్షలు అమలు చేస్తున్నాం అని అన్నారు కావున తెలంగాణ రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన తర్వాత కాంగ్రెస్ పార్టీ పథకాలు వడివడిగా అమలు చేస్తున్నాము అని అన్నారు. అనంతరం వనపర్తి పట్టణం కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున వచ్చి తెలంగాణ ఇచ్చిన తల్లి సోనియమ్మ జన్మదిన వేడుకలు ఘనంగా జరుపుకొని కేక్ కట్ చేయడం జరిగింది. సోనియమ్మ చిత్రపటానికి పాలాభిషేకం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో వనపర్తి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చీర్ల చందర్, వనపర్తి నియోజకవర్గం సమన్వయకర్త సతీష్,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రవి కిరణ్, మాజీ ఎంపీపీ శంకర్ నాయక్ , సీనియర్ నాయకులు శంకర్ ప్రసాద్ , కోట్ల రవి, తిరుపతయ్య, ప్రకాష్ రెడ్డి, రవి సాగర్, రఘు యాదవ్, జయనంధం, రఘుపతి, ఆదిత్య, వెంకటేశ్వర్ రెడ్డి, కౌన్సిలర్లు, వెంకటేష్, బ్రహ్మం, చీర్ల సత్యం, విభూది, నారాయణ, సుమిత్ర, యాదగిరి, జయసుధ, మధుగౌడ్, మైనార్టీ సభ్యులు పజిల్, ఆరిఫ్ మియా, రఫీ, భజా తదితరులు పాల్గొన్నారు.

ముదిరాజ్ ఎమ్మెల్యేకు మంత్రి పదవి ఇవ్వాలి

- ముదిరాజ్ సంఘం రాష్ట్ర కార్యదర్శి తెలుగు తిరుమలేష్
- ముదిరాజ్ ఎమ్మెల్యే అభ్యర్థిగా గెలుపొందిన వాకిటి శ్రీహరి కి శుభాకాంక్షలు

టీ మీడియా, డిసెంబర్ 9, వనపర్తి బ్యూరో :

ఇటీవల వెలువడిన ఎన్నికల ఫలితాల్లో నారాయణపేట జిల్లాలోని మక్తల్ నియోజక వర్గం నుండి కాంగ్రెస్ ఎమ్మెల్యేగా గెలుపొందిన వాకిటి శ్రీహరి ముదిరాజ్ కి రాష్ట్ర మంత్రి వర్గంలో చోటు కల్పించాలని అధిక జనాభా గలిగిన ముదిరాజులకు మంత్రి పదవిలో ఏదైనా మంత్రి పదవి ఇవ్వాలని అమరచింతకు చెందిన సామాజిక సేవకులు,ప్రొఫెసర్ జయశంకర్ స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు, ముదిరాజ్ సంఘము రాష్ట్ర కార్యదర్శి తెలుగు తిరుమలేష్ కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం ముదిరాజులను బిసి-డి నుండి బీసీ-ఏలోకి మారుస్తామని తెలియజేయడం అభినందనీయమని దాన్లో భాగంగానే ముదిరాజ్ బిడ్డైన వాకిటి శ్రీహరి ముదిరాజ్ కి మంత్రి పదవిలో చోటు ఇవ్వాలని వారు కోరారు.శ్రీహరి ముదిరాజ్ 17 వేల 525 ఓట్ల మెజారిటీతో సమీప ప్రత్యర్థి బిఆర్ఎస్ నాయకులు చిట్టెం రామ్ మోహన్ రెడ్డిపైన నిలిచి గెలిచారు. శ్రీహరి ముదిరాజ్ 60 లక్షల జనాభా కలిగిన ముదిరాజ్ లకు ఒక్కగానొక్క ప్రతినిధిగా ఉన్నారని కావున నూతన ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయబోతున్న కాంగ్రెస్ ప్రభుత్వంలో వాకిటి శ్రీహరి ముదిరాజ్ 30 సంవత్సరాలుగా సేవలు అందిస్తూ ఉన్నారన్నారు. గతంలో జెడ్పీటీసీగా కూడా పని చేసిన రాజకీయ అనుభవం వారికి ఉందని, సామాజిక సేవా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనే నిస్వార్థ సేవకుడు శ్రీహరి ముదిరాజ్ అని వారు తెలిపారు.మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి ముదిరాజ్ కి ఏదైనా మంత్రి పదవి ఇవ్వాలని,కాంగ్రెస్ లో గెలిచిన ఏకైక ముదిరాజ్ ఎమ్మెల్యే (మక్తల్) వాకాటి శ్రీహరి ముదిరాజ్ ను మంత్రి వర్గంలోకి తీసుకోవాలని యావత్ తెలంగాణ ముదిరాజ్ సమాజం కోరుతుందని వారికి మంత్రిగా అవకాశం ఇస్తే ముదిరాజ్ లకు సముచిత న్యాయం లభిస్తుందని అమరచింతకు చెందిన సామాజిక సేవకులు, రెడ్ క్రాస్ జిల్లా సభ్యులు,కవి,రచయిత,ముదిరాజ్ సంఘము రాష్ట్ర కార్యదర్శి తెలుగు తిరుమలేష్ కోరారు.ఈ సందర్భంగా మక్తల్ నియోజక వర్గం ముదిరాజ్ ఎమ్మెల్యే అభ్యర్థిగా గెలుపొందిన వాకిటి శ్రీహరి కి శుభాకాంక్షలు తెలియచేశారు.

తుపాను బాధితులకు రూ.25వేల ఆర్థిక సాయం అందించాలి

- టిడిపి అధినేత చంద్రబాబు

టీ మీడియా, డిసెంబర్ 9, బాపట్ల:

తుపాను ప్రభావిత ప్రాంతాల్లో టిడిపి అధినేత చంద్రబాబు రెండో రోజు పర్యటన కొనసాగుతోంది. శనివారం జమ్ములపాలెం ఎస్టీ కాలనీలో ఆయన పర్యటించారు. తుపాను వల్ల సర్వం కోల్పోయామని గిరిజనులు ఆవేదన వ్యక్తం చేశారు. విద్యుత్ సరఫరా లేక నాలుగు రోజులు చీకట్లోనే గడిపామని కాలనీ వాసులు తమ బాధను చంద్రబాబు దఅష్టికి తీసుకెళ్లారు. కాలనీలో రహదారి లేక రోజులు తరబడి బురదలోనే గడిపామని స్థానికులు వాపోయారు. ఆదుకునేందుకు ప్రభుత్వం నుంచి ఎవరూ రాలేదని కాలనీ వాసులు ఆరోపించారు.ఈ సందర్భంగా కాలనీ వాసులకు చంద్రబాబు నిత్యావసరాల కిట్లు పంపిణీ చేశారు. బాధితులను ఓదార్చి ధైర్యం చెప్పారు. అధికారంలోకి రాగానే సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. "ఎస్టీ కాలనీలో ఎక్కడ చూసినా వరద నీరే. నాలుగు రోజులు మీరంతా నీళ్లలోనే ఉన్నారు. బాపట్ల జిల్లా కేంద్రంలోనే ఇంత దారుణ పరిస్థితులు ఉండటం దుర్మార్గం. టిడిపి తరపున ఒక్కో ఇంటికి 5వేల సాయం అందిస్తున్నాం. ప్రభుత్వం ఒక్కొక్క కుటుంబానికి రూ.25వేలు చొప్పున ఆర్థిక సాయం అందించాలి. గత ఎన్నికల్లో టిడిపికి ఓటు వేశారనే కాలనీ వాసులపై కక్షగట్టారు" అని చంద్రబాబు వ్యాఖ్యానించారు.

విజయవాడలో ఐటీ దాడులు

టీ మీడియా, డిసెంబర్ 9, విజయవాడ :

విజయవాడలో రెండు రోజులుగా ఐటీ దాడులు జరుగుతున్నాయి. బంగారం అక్రమ రవాణా, పన్ను ఎగవేతలు జరిగాయని గుర్తించినట్లు సమాచారం. దీంతో అధికారులు బృందాలుగా విడిపోయి కేంద్ర బలగాల సాయంతో సోదాలు చేస్తున్నారు. ఆయా షోరూంలలో సేల్స్ క్లోజ్ చేసి, సిబ్బందిని బయటకు పంపించి మరీ తనిఖీలు చేస్తున్నారు. అకౌంటెంట్లు, మేనేజర్ల సమక్షంలో సంస్థల అకౌంట్లను నిశితంగా పరిశీలిస్తున్నారు. బాంబే జువెల్లర్స్‌తో పాటు ఆంజనేయ జువెలర్స్ షోరూమ్‌లలో ఐటీ అధికారులు విస్తృతంగా సోదాలు చేస్తున్నారు. ఈ రెండు షోరూమ్‌లలో నిర్వాహకులు బంగారం అక్రమ రవాణా, పన్ను ఎగవేతకు పాల్పడ్డారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. విచారణలో హైదరాబాద్‌కు చెందిన జువెల్లర్ సంస్థల పాత్ర కూడా ఉందని అధికారులు గుర్తించినట్లు తెలుస్తోంది. దీంతో మరో రెండు రోజుల పాటు సోదాలు జరిగే అవకాశాలు ఉన్నట్టు అధికార వర్గాల సమాచారం. దీంతో నగరంలోని బంగారం వర్తకుల్లో గుబులు రేగుతోంది.

నేస్తం ఫౌండేషన్ ఆధ్వర్యంలో రక్తదానం

టీ మీడియా, డిసెంబర్ 9, వనపర్తి బ్యూరో :

వనపర్తి జిల్లా ప్రభుత్వ ఎంసిహెచ్ హాస్పిటలో వెంకటాపురం గ్రామానికి చెందిన సరిత అనే మహిళ డెలివరీ కోసం అడ్మిట్ కావడం జరిగింది. ఆమెకు ఎ ం రక్తం కావాలని నేస్తం ఫౌండేషన్ కి సమాచారం ఇవ్వడంతో స్పందించిన ఫౌండేషన్ సభ్యుడు సాబేర్ న్యూ లైఫ్ బ్లడ్ సెంటర్లో రక్తదానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో నేస్తం ఫౌండేషన్ సభ్యులు, మోహన్, పవన్ వెంకట్రావు పాల్గొన్నారు.

అసెంబ్లీ సమావేశాలు బహిష్కరించిన బీజేపీ ఎమ్మెల్యేలు

టీ మీడియా, డిసెంబర్ 9, హైదరాబాద్ :

అసెంబ్లీ సమావేశాలు శనివారం ప్రారంభం కాగా బీజేపీ ఎమ్మెల్యేలు సంచలన నిర్ణయం తీసుకున్నారు. అసెంబ్లీ సమావేశాలను బహిష్కరిస్తున్నట్లు ప్రకటించారు. ప్రొటెం స్పీకర్‌గా అక్బరుద్దీన్ బాధ్యతలు చేపట్టిన విషయం తెలిసిందే. అక్బరుద్దీన్ ఎదుట ప్రమాణ స్వీకారం చేసేందుకు బీజేపీ ఎమ్మెల్యేలు నిరాకరించారు. అమరవీరుల స్థూపం వద్ద నివాళులర్పించిన బీజేపీ ఎమ్మెల్యేలు బీజేపీ రాష్ట్ర కార్యాలయానికి వెళ్లారు. అంతకు ముందు బీజేపీ ఎమ్మెల్యేలంతా ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డితో సమావేశం అయ్యారు. అనంతరం వారంతా భాగ్యలక్ష్మీ అమ్మవారిని దర్శించుకున్నారు.

చరిత్ర మరవని నేత

- మాజీ మంత్రి జిల్లెల చిన్నారెడ్డి

టీ మీడియా, డిసెంబర్ 9, వనపర్తి బ్యూరో :

వనపర్తి జిల్లా గోపాలపేట మండలం తిరుమలాపురం గ్రామంలో జిల్లెల చిన్నారెడ్డి వ్యవసాయ కుటుంబంలో జన్మించి వ్యవసాయ శాఖలో అగ్రికల్చరల్ ఆఫీసర్ గా ఉద్యోగం చేస్తూ కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకులు రాజీవ్ గాంధీ పిలుపుమేరకు రాజకీయ రంగ ప్రవేశం చేసి యూత్ కాంగ్రెస్ లో తనదైన శైలిలో ముద్ర వేసుకొని తొలిసారి యూత్ కోటాలో శాసన సభ్యత్వ టికెట్ను దక్కించుకొని మొదటిసారి ఓటమిపాలైన నిరంతరం ప్రజల మధ్య ఉంటూ ప్రజల కష్టసుఖాలలో భాగస్వామ్యం అవుతూ మొదటిసారిగా శాసనసభ్యులుగా ఎన్నికై ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచారు 2000 సంవత్సరంలో తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర నినాదాన్ని ఢిల్లీ వరకు చరవేస్తూ 41 మంది శాసనసభ్యులతో సంతకాల సేకరణ చేసి తెలంగాణ ప్రజల గొంతును ఢిల్లీకి చేరవేసి అధిష్టానని ఒప్పించిన మహనీయుడు కాంగ్రెస్ పార్టీకి పరమ విధేయుడుగా పనిచేస్తూ కాంగ్రెస్ పార్టీ గాంధీ కుటుంబానికి అత్యంత సన్నిహితులుగా పేరు సంపాదించుకొని పార్టీ ఏ బాధ్యత ఇచ్చిన తనదైన శైలిలో పనిచేస్తూ కాంగ్రెస్ పార్టీ అగ్రనాయకత్వంతో ప్రశంసలు అందుకున్న చరిత్ర అతనిది అతను ఏఐసీసీ సి కార్యదర్శిగా ఉన్న సమయంలో పలు రాష్ట్రాల్లో కాంగ్రెస్ పార్టీ అధికారం సంపాదించింది కానీ ఏ రోజు కూడా తన స్వార్థం కోసం,వ్యక్తిగత స్వలాభం పొందలేదు. గతంలో గ్రామీణ అభివృద్ధి ఉపాధి హామీ శాఖ మంత్రిగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి సేవలు అందించడంతోపాటు మీరు శాసనసభ్యులుగా ఉన్న సమయంలో ప్రభుత్వానికి ఎన్నో విలువైన సూచనలు చేయడం వాటిని ప్రభుత్వాలు ఆమోదించడం వంటివి కూడా చాలా జరిగినాయి. మొన్నటికి మొన్న డబ్బు లేదు ప్రస్తుత రాజకీయంలో మీరు డబ్బులు ఖర్చు చేయలేరు టికెట్ వద్దు అని చెప్తే అధిష్టాన నిర్ణయాన్ని కట్టుబడి ఉంటూ పార్టీ టికెట్ అందించిన వ్యక్తికి గెలిపించిన ఘనత వారిని వారి సేవలను తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా మరోసారి వారి సేవలు అందాలి అంటే వారికి ప్రస్తుత తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వంలో సరైన హోదా నివ్వాలని యావత్ కాంగ్రెస్ పార్టీ నాయకులు తెలంగాణ రాష్ట్ర యువత ప్రజానీకం వారి అభిమానులు, ప్రజలు కోరుకుంటున్నారు.

మృతుని కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపిన ఎమ

చేయూత వృద్ధాశ్రయంలో వృద్ధులకు అన్నదానం

టీ మీడియా, డిసెంబర్ 9, వనపర్తి బ్యూరో :

వనపర్తి జిల్లా కేంద్రంలో వనపర్తి పట్టణంలో తెలంగాణ ఇచ్చిన సోనియా గాంధీ పుట్టినరోజు సందర్భంగా చేయూత వృద్ధాశ్రయంలో వృద్ధులకు కేక్ కట్ చేసి అన్నదానం చేసిన మాజీ మార్కెట్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, మాజీ డిసిసి అధ్యక్షులు తైలం శంకర్ ప్రసాద్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఈ సందర్భంగా మాజీ మార్కెట్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన ఉచిత బస్సు ప్రయాణం వనపర్తి పట్టణంలో ఆర్టీసీ బస్టాండ్ దగ్గర కాంగ్రెస్ పార్టీ శ్రేణులు మహిళలకు స్వీట్ తినిపించి శుభాకాంక్షలు తెలియజేశారు. మహిళలు ఉచిత బస్సు ప్రయాణం ప్రవేశపెట్టిన తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ డిసిసి అధ్యక్షులు తైలం శంకర్ ప్రసాద్, మాజీ మహిళా జిల్లా అధ్యక్షురాలు ధనలక్ష్మి, రాష్ట్ర మైనార్టీ నాయకులు అక్తర్, అనీష్, వనపర్తి అసెంబ్లీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ డి వెంకటేష్, మాజీ కౌన్సిలర్ ప్రేమలీల, రామ్ రెడ్డి, రవి కిరణ్, ఎస్ఎల్ఎన్ రమేష్ శెట్టి, చంద్రపాల్ రెడ్డి, గాంధీ, గంధం లక్ష్మయ్య, గంధం చిట్టెమ్మ, జయమ్మ ,21 వ వార్డు అధ్యక్షులు ద్యారపోగు విజయ్, 21వ వార్డు యూత్ అధ్యక్షులు ద్యారపోగు శివ, ద్యారపోగు శివశంకర్, జి విజయ్, పి వెంకటేష్, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ పదవులకు పల్లా.కడియం శ్రీహరి, పాడి కౌశిక్ రెడ్డి రాజీనామా

టీ మీడియా, డిసెంబర్ 9, హైదరాబాద్ :

ఎమ్మెల్సీ పదవులకు బిఆర్ఎస్ పార్టీ నేతలు పల్లా రాజేశ్వర్ రెడ్డి , కడియం శ్రీహరి , పాడి కౌశిక్ రెడ్డి శనివారం రాజీనామా చేశారు. తెలంగాణ శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డిని చైర్మన్ ఛాంబర్‌లో కలిసి తమ రాజీనామా లేఖలను అందజేశారు. సుఖేందర్ రెడ్డి ఆమోదం తెలిపారు. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఎమ్మెల్యేలుగా గెలుపొందిన కారణంగా తమ ఎమ్మెల్సీ పదవులకు వారు రాజీనామా చేశారు. నిబంధనల ప్రకారం 15 రోజులలోపు ఏదో ఒక సభ్యత్వానికి రాజీనామా చేయాలి. ఖాళీ అయిన స్థానానికి ఎన్నికల కమిషన్ ఆరు మాసాల లోపు ఎన్నికలు నిర్వహిస్తుంది. ఈ నేపథ్యంలో శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డిని కలిసి ఎమ్మెల్సీలుగా రాజీనామా చేస్తున్నట్లు లేఖలు అందజేశారు.

అభివృద్ధి పనులతో జవహర్ నగర్ ప్రగతి

- డిప్యూటీ మేయర్ రెడ్డిశెట్టి శ్రీనివాస్

టీ మీడియా, డిసెంబర్ 9, జవహర్ నగర్ :

అభివృద్ధి పనుల తో జవహర్ నగర్ ప్రగతి చెందుతుందని, అనాతికాలంలోనే కార్పొరేషన్ రూపురేఖలు పూర్తిగా మారిపోయాయని డిప్యూటీ మేయర్ రెడ్డిశెట్టి శ్రీనివాస్ గుప్తా అన్నారు. శనివారం కార్పొరేషన్లోని 8వ డివిజన్ సంతోష్ నగర్ కాలనీలో మున్సిపల్ సాధారణ నిధులు రూ.5లక్షలతో సీసీ రోడ్డు పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా డిప్యూటీ మేయర్ రెడ్డి శెట్టి శ్రీనివాస్ గుప్తా మాట్లాడుతూ జవహర్ నగర్ లో ఎక్కడ చూసిన అభివృద్ధి పనులు శరవేగంగా జరిగాయని, ఎమ్మెల్యే మల్లారెడ్డి సహకారంతో కార్పొరేషన్కు మరిన్ని నిధులు తీసుకువచ్చి ఆదర్శవంతమైన నగరంలా తీర్చిదిద్దుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు మల్లారెడ్డి, వెంకటేష్ గౌడ్, చందర్రావు, స్వామి, కాలనీవాసులు పాల్గొన్నారు.

ఘనంగా సోనియా గాంధీ జన్మదిన వేడుకలు

టీ మీడియా, డిసెంబర్ 9, పెబ్బేరు:

పెబ్బేరు పట్టణ కేంద్రంలోని సుభాష్ చౌరస్తాలో డిసెంబర్ 9వ తారీఖున సోనియా గాంధీ జన్మదినం సందర్భంగా పార్టీ నేతలు, నాయకులు, కార్యకర్తలు కేక్ కట్ చేసి మిఠాయిలు పంచుకుని సంభరాలు జరుపుకొన్నారు. ఈ సందర్భంగా పెబ్బేరు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు విజయవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ ఏఐసీసీ మాజీ అధ్యక్షురాలు సోనియాగాంధీ 78వ జన్మదినం సందర్భంగా తెలంగాణా 60ఏళ్ళ కష్టాన్ని చూసి తెలంగాణ రాష్ట్రాన్ని డిసెంబర్ 9, 2009 నాడు ఇచ్చింది సోనియా గాంధీజీ అన్నారు. దీనికి ఫలితంగా తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని గెలిపించుకొని సోనియా గాంధీ జన్మదిన సందర్భంగా ఈ గెలుపు ఆమెకు అంకితం చేస్తున్నామన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత డిసెంబర్ 9వ తేదీన ఆరు పథకాలలో భాగంగా రెండు పథకాలను డిసెంబర్ 9వ తేదీన అధికారికంగా అమలు చేస్తున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు ఉచితంగా బస్సు ప్రయాణం రాష్ట్రవ్యాప్తంగా ప్రయాణించే సౌకర్యాన్ని కల్పించిందన్నారు. జిల్లా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అక్కి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ దాదాపు 1400మంది విద్యార్థులు ఆత్మబలిదానాలు చేసుకున్నందుకు సోనియాగాంధీ చెలించి తెలంగాణ ప్రకటించింది అన్నారు. దొడ్డిదారిన అక్రమంగా తెలంగాణ ప్రజలను మోసం చేస్తూ తెలంగాణ తెచ్చింది నేనే.. ఇచ్చింది నేనే అంటూ తెలంగాణ ప్రజలను నమ్మించి కేసిఆర్ అధికారంలోకి వచ్చి పది సంవత్సరాలు తెలంగాణ ప్రజలని పీడించారని అన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి రావడంతో సీఎం రేవంత్ రెడ్డి అన్న రాకతో చీడపీడలన్నీ తొలగిపోయి తెలంగాణకు నిజమైన స్వతంత్రం ఏర్పడింది అన్నారు. ఈ కార్యక్రమంలో పెబ్బేరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు విజయవర్ధన్ రెడ్డి, జిల్లా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అక్కి శ్రీనివాస్ గౌడ్, పట్టణ కౌన్సిలర్లు అశ్విని సత్యనారాయణ, ఎల్లస్వామి, కాంగ్రెస్ నాయకులు పి.శివసాయి, సుధాకర్ గౌడ్, దయాకర్ రెడ్డి, జగదీశ్వర్ రెడ్డి, మండల పట్టణ కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

తుమ్మినా, దగ్గినా కాంగ్రెస్ ప్రభుత్వం కూలిపోతుంది

- బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడుకిషన్ రెడ్డి

టీ మీడియా, డిసెంబర్ 9, హైదరాబాద్ :

ప్రొటెం స్పీకర్ ఎంపిక విషయంలో కాంగ్రెస్ పార్టీ గత సంప్రదాయాలను, నియమాలను తుంగలో తొక్కిందని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి ఆరోపించారు. ఎంఐఎంతో ఒప్పందంలో భాగంగానే అక్బరుద్దీన్‌ను ప్రొటెం స్పీకర్‌గా నియమించారని విమర్శించారు. ఇందుకు నిరసనగా తాము ఎమ్మెల్యేల ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని బహిష్కరించినట్లు కిషన్ రెడ్డి తెలిపారు. తుమ్మినా, దగ్గినా కాంగ్రెస్ ప్రభుత్వం కూలిపోతుందని.. బొటాబొటీ మెజారిటీతోనే రేవంత్ సర్కార్ నడుస్తోందన్నారు. ప్రభుత్వాన్ని కాపాడుకునేందుకే ఎంఐఎంతో కాంగ్రెస్ దోస్తీ చేస్తుందని ఆరోపించారు. ప్రొటెం స్పీకర్ నియామకం విషయంలో ప్రభుత్వం సరిగ్గా వ్యవహరించలేదని, సంప్రదాయాలను పాటించలేదని బీజేపీ ఎమ్మెల్యేలు గవర్నర్‌కు కలిసి ఫిర్యాదు చేశారు.సభలో అక్బరుద్దీన్ కంటే ఐదుగురు సీనియర్ సభ్యులు ఉన్నారని బీజేపీ ఎమ్మెల్యేలు తెలిపారు. అయినా మజ్లిస్ ఎమ్మెల్యేను ప్రొటెం స్పీకర్‌గా ఎంపిక చేయడం కాంగ్రెస్, ఎంఐఎం స్నేహానికి నిదర్శనమని బీజేపీ ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి అన్నారు. కాంగ్రెస్ పార్టీకి ఎంఐఎం ఐదో టైర్ లాంటిదని కామారెడ్డి బీజేపీ ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి విమర్శించారు.

తెలంగాణ ముద్దుబిడ్డకు రూ.2 కోట్ల ఆర్థికసాయం

- చెక్ అందించిన సీఎం రేవంత్ రెడ్డి..

టీ మీడియా, డిసెంబర్ 9, హైదరాబాద్ :

రెండుసార్లు ప్రపంచ ఛాంపియన్‌గా నిలిచిన తెలంగాణ ముద్దుబిడ్డ బాక్సర్ నిఖత్ జరీన్‌కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రూ.2 కోట్ల ఆర్థిక సహాయం ప్రకటించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో వచ్చిన తరుణంలో 6 గ్యారెంటీలలో భాగంగా.. నేడు 2 పథకాలను అసెంబ్లీ ఆవరణలో సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించారు. చేయూత, మహాలక్ష్మీ పథకాలను లాంఛ్ చేశారు. ఈ సందర్భంలో బాక్సర్ జరీన్‌కు ఈ ఆర్థిక సహాయం అందజేశారు., ఈ ఏడాది మార్చిలో న్యూఢిల్లీలో జరిగిన మహిళల ప్రపంచ బాక్సింగ్ ఛాంపియన్‌షిప్ 50 కిలోల విభాగంలో జరీన్ స్వర్ణ పతకాన్ని గెలుచుకుంది. ప్రపంచ ఛాంపియన్‌షిప్ పోటీల్లో ఆమెకు ఇది రెండో బంగారు పతకం కావడం గమనార్హం.

తెలంగాణ శాసనసభ 14వ తేదీకి వాయిదా

టీ మీడియా, డిసెంబర్ 9, హైదరాబాద్ :

తెలంగాణ శాసనసభ సమావేశాలు 14వ తేదీకి వాయిదా పడ్డాయి. తొలి హైదరాబాద్ : తెలంగాణ శాసనసభ సమావేశాలు 14వ తేదీకి వాయిదా పడ్డాయి. తొలి రోజు ఎమ్మెల్యేల ప్రమాణస్వీకార కార్యక్రమం ముగిసిన అనంతరం సభను 14వ తేదీకి వాయిదా వేస్తున్నట్లు ప్రొటెం స్పీకర్ అక్బరుద్దీన్ ఒవైసీ ప్రకటించారు.అదే రోజున స్పీకర్‌ను ఎన్నుకోనున్నారు. ఆ మరుసటి రోజు ఉభయసభలను ఉద్దేశించి గవర్నర్ తమిళిసై ప్రసంగించనున్నారు. తర్వాతి రోజు గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానాన్ని ప్రవేశపెట్టి చర్చిస్తారు. ఆ తర్వాత సభ ఎన్ని రోజులు నిర్వహించాలనేది స్పీకర్ ఎన్నిక అనంతరం జరిగే బీఏసీలో నిర్ణయించనున్నారు.

తెలంగాణ తీర్పు.. ఏపీలో మార్పు

- ఎవరి కాన్ఫిడెన్స్ వాళ్లది !!

టీ మీడియా, డిసెంబర్ 9, హైదరాబాద్ :

తెలంగాణ ఎన్నికల ఫలితాలు%్రా% పక్కరాష్ట్రం ఏపీలో ప్రకంపనలు సృష్టిస్తున్నాయి. 2024 ఎన్నికల్లోనూ సేమ్ సీన్ రిపీట్ కాబోతోందా? ఇక్కడి తీర్పు.. అక్కడి మార్పునకు శ్రీకారం చుట్టబోతోందా? టీడీపీ అధినేత చంద్రబాబు చేసిన వ్యాఖ్యలు ఇలాంటి చర్చకే దారి తీస్తున్నాయి. అయితే, అదేస్థాయిలో వైసీపీ నుంచి కూడా రియాక్షన్స్ వస్తుండటంతో%్రా% వాతావరణం ఒక్కసారిగా వేడెక్కింది. చంద్రబాబు చేసిన ఈ వ్యాఖ్యలు సంచలనం రేపుతున్నాయి. తెలంగాణ తరహాలోనే%్రా% ఏపీలోనూ అధికార మార్పు తథ్యమంటూ ఆయన చేసిన కామెంట్స్ కొత్త డిస్కషన్‌కు తెరలేపాయి. మరో మూణ్నెళ్లలో మనదే అధికారమంటూ.. ఆయన ధీమా వ్యక్తం చేయడం టీడీపీలో కొత్త జోష్‌ని నింపుతోంది. తెలంగాణ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి.. టీడీపీ శ్రేణులు మద్దతిచ్చాయనీ, అందుకే బీఆర్ఎస్ ఓడిపోయిందనీ.. ప్రస్తుతం హాట్ టాపిక్‌గా మారిన పొలిటికల్ ముచ్చట. అదెంత వరకు నిజమనేది పక్కనపెడితే.. అదే ఊపుతో.. ఏపీలో కూడా తాము అధికారంలోకి వస్తామంటున్నారు టీడీపీ అధినేత. అయితే దీనికి అదేస్థాయిలో కౌంటరిస్తున్నారు వైసీపీ నేతలు. ఇక, జనసేన, బీజేపీ అలయెన్స్‌పైనా.. సెటైర్లు వేస్తోంది వైసీపీ. కొల్లాపూర్‌లో పోటీచేసిన బర్రెలక్కకు వచ్చిన ఓట్లు కూడా జనసేన అభ్యర్థులకు రాలేదనీ%్రా% నోటా కన్నా తక్కువ ఓట్లు పడ్డాయనీ%్రా% పంచ్‌లు వేస్తోంది. కేఏ పాల్ సైతం ఇదే కామెంట్స్‌తో రెచ్చిపోవడం విశేషం. అయితే, ఖమ్మంజిల్లాతోపాటుబాన్సువాడ,నిజామబాద్, బోధన్ వంటి ఏరియాల్లో%్రా% సెటిలర్లు వేసిన ఓట్లవల్లే కాంగ్రెస్‌కు భారీ మెజార్టీ వచ్చిందని రివర్స్ కౌంటర్ ఇస్తోంది టీడీపీ. అయితే, తెలంగాణలో కాంగ్రెస్ గెలిచింది కాబట్టి%్రా% ఏపీలో తాము గెలవబోతున్నామని టీడీపీ నేతలు చెప్పడంలో అంతరార్థమేంటన్నదే ఇప్పుడు సర్వత్రా చర్చనీయాంశంగా మారింది.

గ్రామంలో సోనియమ్మ జన్మదిన సంబరాలు

- ఏమి ఇచ్చి మీ రుణం తీర్చుకోగలం అమ్మ
- ఇప్పుడు సిగ్గు పడుతున్నాము. మమ్మల్ని మన్నించు అమ్మ

టీ మీడియా, డిసెంబర్ 9, రేవల్లి :

మండలంలోని నాగపూర్ గ్రామంలో శనివారం తెలంగాణ ప్రదాత శ్రీమతి సోనియా గాంధీ 78వ జన్మదిన వేడుకలను నాగపూర్ గ్రామస్తులు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ సీనియర్ నాయకుడు ఎండి సుల్తాన్, కరుణాకర్ రెడ్డి మాట్లాడుతూ%్రా%తెలంగాణ ప్రదాత సోనియా గాంధీ 78వ పుట్టిన రోజును నాగపూర్ బస్టాండ్ లో ఆర్టీసీ బస్సు ముందు పుట్టినరోజు శుభాకాంక్షలు సోనియమ్మ అంటూ మహిళలతో కలిసి కేక్ కట్ చేయడం జరిగిందని, వారి అడుగుజాడల్లో తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందన్నారు. తెలంగాణ ఇచ్చిన సోనియమ్మ రుణాన్ని ప్రజలు తీర్చుకున్నారని ఆమె జన్మదినన్ని పురస్కరించుకొని ఆరు గ్యారెంటీ లైన మొదటి గ్యారెంటీ మహాలక్ష్మి ఉచిత బస్సు ప్రయాణాన్ని ఈరోజు మధ్యాహ్నం రెండు గంటలకు సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించడంతో నాగపూర్ బస్టాండ్ చాకలి ఐలమ్మ దగ్గర మహిళలతో ప్రతి ఒక్కరు కూడా ఉచిత బస్సు ప్రయాణాన్ని వినియోగించుకోవాలన్నారు. ఈ పది సంవత్సరాల కాలంలో మహిళల పట్ల బిఆర్ఎస్ ప్రభుత్వం ఏదైనా ఒక స్కీమ్ అన్న తీసుక వచ్చింద మహిళలు ఆలోచించాలని అన్నారు..? గొప్ప మనసుతో ఈరోజు తెలంగాణ ఇచ్చిన తల్లి అదే గొప్ప మనసుతో మహిళలకు ఈరోజు ఉచిత ప్రయాణం గొప్ప వరం ఇచ్చిందని చాలా ఆనందంగా ఉందన్నారు. ఇది కదా తెలంగాణ అంటే, ఇది కదా సోనియమ్మ పరిపాలన అంటే, అమ్మ సోనియమ్మను ఈ పదేళ్లలో దూరం చేసుకుని మనం ఎంత నష్టపోయినమో ఒకసారి అందరు కూడా ఆలోచించాలని అన్నారు. మహిళలు మాట్లాడుతూ ఈ 10 సంవత్సరాల కాలంలో మిమ్మల్ని దూరం చేసుకున్నందుకు మేమంతా సిగ్గుతో తలదించుకుంటున్నాము, మమ్మల్ని క్షమించు అమ్మ అంటూ మహిళలు బాధపడుతూ మాట్లాడారు. మన బతుకులు మారాలంటే ఒక కాంగ్రెస్ తోటే అవుతుంది. ఇంకా రాబోయే రోజుల్లో మిగతా గ్యారెంటీలను వంద రోజుల్లో అమలు చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజలకు హామీ ఇచ్చారు. గౌరవనీయులైన మన వనపర్తి ఎమ్మెల్యే మేఘ రెడ్డి ఆధ్వర్యంలో, ఈ 10 సంవత్సరాల కాలంలో నిరంజన్ రెడ్డి చేతుల ఏం కోల్పోయామో, అవన్నీ తిరిగి తెచ్చుకుందామని మాట్లాడారు. ఈ కార్యక్రమం లో నాగపూర్ కాంగ్రెస్ నాయకులు ప్రతాప్ రెడ్డి, చెన్నకేశవులు, శ్రీశైలం, సుభహాన్, మధు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా సోనియాగాంధీ జన్మదిన వేడుకలు

టీ మీడియా, నవంబర్ 9, లక్షెట్టిపేట :

లక్షెట్టిపేట మున్సిపాలిటీ లోని స్థానిక విశ్రాంతి భవన్ లో సోనియాగాంధీ జన్మదిన వేడుకలు ఘనంగా జరుపుకున్న కాంగ్రెస్ నాయకులు.కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు

ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ సోనియాగాంధీ జన్మదినం రోజునే తెలంగాణ ప్రకటన వచ్చిందని పేర్కొన్నారు.ఇచ్చిన మాట ప్రకారం సోనియా గాంధీ తెలంగాణ ఇచ్చారని అన్నారు.తెలంగాణ ఇచ్చిన నిజమైన తెలంగాణ తల్లి సోనియా గాంధీ అన్నారు. కార్యకర్తల త్యాగం, కష్టంతోనే ఈ రోజు తెలంగాణలో అధికారంలోకి వచ్చామని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు చింత అశోక్ కుమార్, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ చెల్లా నాగభూషణం, పట్టణ అధ్యక్షుడు అరిఫ్,యూత్ అధ్యక్షుడు రందేని చిన్న వెంకటేష్,ఉత్తురి రవీందర్, నవాబ్,బొప్పూ సతీష్, అమీర్, హాజీ,సూరం చంద్రమౌళి, మహిళలు తోట సునీత, చుక్క సునీత మసాలా సతీష్, బాబా, గుడ్డు,బాలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఉచిత బస్సు ప్రయాణ సంబరాలు

టీ మీడియా, డిసెంబర్ 9, లక్షెట్టిపేట :

లక్షెట్టిపేట మున్సిపాలిటీ లోని బస్టాండ్ ఆవరణలో మహాలక్ష్మి పథకం ద్వారా తెలంగాణలోని మహిళలందరూ ఆర్టీసీ బస్సులలో ఉచితంగా ప్రయాణంను వివరిస్తూ ప్రారంభించిన లక్షెట్టిపేట కాంగ్రెస్ నాయకులు,మహిళలు మిఠాయిలు పంచుతూ ఉచితం ప్రయాణాన్ని వివరిస్తూ,పల్లె వెలుగు,ఎక్స్ ప్రెస్ బస్సులో మాత్రమే ఈ సదుపాయం ఉంటుందని కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చక ఆరు గ్యారంటీ లలో రెండు గ్యారెంటీ లను ప్రారంభించుకోవడం చాలా ఆనందం అని,తెలంగాణ మహిళలలు మాత్రమే ఈ పథకం ద్వారా రాష్ట్రంలో ఎక్కడి నుంచి ఎక్కడికైనా ప్రయాణించవచునని నాయకులు తెలిపారు.ఏదైనా గుర్తింపు కార్డును చూపించాల్సి ఉంటుంది అని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు చింత అశోక్ కుమార్,పట్టణ అధ్యక్షుడు ఎండి అరిఫ్,ఎంపీపీ అన్నం మంగ చిన్నాన్న,రామిల్ల శారదా,ముక్రంజా,హాజీ,బొప్పూ సతీష్,మసాలా సతీష్,రంజిత్ సింగ్,తోట రవి,చిన్న రమేష్,గుండా శ్రీనివాస్,డిష్ రవి మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.



అసెంబ్లీ అడ్డాగా.. రాజుకున్న అగ్గి..

- బీజేపీ వర్సెస్ ఎంఐఎం.. మధ్యలో హస్తం

టీ మీడియా, డిసెంబర్ 9, హైదరాబాద్ :

తెలంగాణలో అలా కాంగ్రెస్ సర్కార్ కొలువుదీరిందో.. ఇలా రాజకీయ రచ్చకు బీజం పడింది. మూడో అసెంబ్లీలో ప్రొటెం స్పీకర్‌గా ఎంఐఎం పక్షనేత అక్బరుద్దీన్ ఓవైసీని ఎంపిక చేయడం.. వివాదానికి కారణమైంది. సాధారణంగా అసెంబ్లీలో సీనియర్‌గా ఉన్న ఎమ్మెల్యేను.. ప్రొటెం స్పీకర్‌గా ఎంపిక చేస్తుంటాయి కొత్త ప్రభుత్వాలు. కానీ, అనూహ్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం%్రా% అక్బర్‌ను సెలెక్ట్ చేయడం రాజకీయ చర్చకు దారి తీసింది.కాంగ్రెస్ తీరుపై కయ్యుమంటోంది బీజేపీ. తుమ్మితే ఊడిపోయేలా ఉన్న తమ ప్రభుత్వాన్ని కాపాడుకునేందుకే.. ఇలా ఎంఐఎంను దువ్వుతోందంటూ ఆరోపణలు సంధించారు కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి. దాదాపు 99మంది ఎమ్మెల్యేలతో అక్బర్ ప్రమాణం చేయిస్తే.. బీజేపీ ఎమ్మెల్యేలు మాత్రం సభను బాయ్‌కాట్ చేశారు.అయితే, బీజేపీ ఆరోపణలు అదే స్థాయిలో తిప్పికొడుతోంది కాంగ్రెస్ పార్టీ. రాజ్యాంగం ప్రకారమే ప్రొటెం స్పీకర్‌గా అక్బర్ ఎంపిక జరిగిందనిచెబుతోంది. ప్రతీదీ మతం కోణంలో చూడాల్సిన అవసరం లేదంటూ కాషాయదళానికి గట్టి కౌంటర్ ఇచ్చింది. బీజేపీ ఆరోపణలు ఎలా ఉన్నా%్రా% పదేళ్లుగా ఎంఐఎంతో డిస్టాన్స్ మెయింటెన్ చేసిన కాంగ్రెస్ పార్టీ.. ఇప్పుడు సడెన్‌గా ప్రొటెం స్పీకర్ పదవిని ఆ పార్టీకి ఆఫర్ చేయడం వెనక ఏదో మతలబు ఉందన్న చర్చ జరుగుతోందిప్పుడు. బోటాబోటీ మెజార్టీతో ఉన్న తమ ప్రభుత్వాన్ని కాపాడుకునేందుకే .. మళ్లీ ఎంఐఎంకు దగ్గరయ్యేందుకు కాంగ్రెస్ ప్రయత్నిస్తోందన్న బీజేపీ విమర్శలూ కీలకంగా మారాయిప్పుడు. మరి నిజమేంటనేది.. ఇంకొన్నాళ్లాగితే గానీ తెలియదు. మొత్తానికి ఎంఐఎం వర్సెస్ బీజేపీ మధ్యలో కాంగ్రెస్ అన్నట్టుగా తయారైంది పరిస్థితి.

మహాలక్ష్మి స్కీం మహిళలకు వరం

- మాజీ సర్పంచ్ అక్కి సుశీల శ్రీనివాస్ గౌడ్

టీ మీడియా, డిసెంబర్ 9, పెబ్బేరు :

తెలంగాణ రాష్ట్రం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆరు గ్యారెంటీ స్కీములలో ఒకటైన మహాలక్ష్మి పథకం ద్వారా రాష్ట్ర మహిళలకు బస్సులో ఉచిత ప్రయాణం పథకాన్ని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి యనమల రేవంత్ రెడ్డి శనివారం హైదరాబాదులో లాంచనంగా ప్రారంభించారు. ఇందులో భాగంగా పెబ్బేర్ పట్టణ కేంద్రంలో మాజీ సర్పంచ్ సుశీలతోపాటు మహిళలు కాంగ్రెస్ నేతలు బస్సు ప్రయాణం చేశారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు విజయవర్ధన్ రెడ్డి, జిల్లా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అక్కిసుశీల శ్రీనివాస గౌడ్ మాట్లాడుతూ మహాలక్ష్మి స్కీం ద్వారా తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా మహిళలు ఎక్కడి నుంచి ఎక్కడికైనా ఉచితంగా బస్సులో ప్రయాణించవచ్చని, ఈ స్కీం మహిళలకు వరం అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా మహిళలకు ఈ సౌకర్యాన్ని తీసుకురావడం చాలా అద్భుతమని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ నాయకులు మాజీ ఎంపిపి వెంకటరమణ, పట్టణ కౌన్సిలర్లు అశ్విని సత్యనారాయణ, ఎల్లస్వామి, కాంగ్రెస్ నాయకులు పి శివసాయి, పట్టణ మహిళలు పాల్గొన్నారు.

ఘనంగా జయంతి వేడుకలు

టీ మీడియా, డిసెంబర్ 9, రేవల్లి :

ఉమ్మడి గోపాల్ పేట మండల కేంద్రాలలోని కాంగ్రెస్ పార్టీ ఆఫీసులలో మండలం లోని గ్రామాలలో తెలంగాణ ఇచ్చిన తల్లి సోనియాగాంధి 77వ పుట్టినరోజు సందర్భంగా శనివారం పార్టీ ఆఫీసుల్లో అమరవీరుల సాక్షిగా కేక్ కట్ చేశారు. అవినీతి పాలన పోయి ప్రజా ప్రభుత్వం వచ్చింది అని వాడల పర్వతాలు అన్నారు. ప్రజల సమస్యలు ఏమైనా ఉంటే తమ దృష్టికి తీసుక వస్తే పరిష్కరం చేసే విదంగా కృషి చేస్తానని కార్యక్రమంలో వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ రాములు, కిసాన్ సెల్ అధ్యక్షులు కె.చిన్నారెడ్డి, గ్రామ యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు శ్రీనివాసులు, కాంగ్రెస్ ముఖ్య కార్యకర్తలు గ్రామ పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.

ఖిల్లాలో ఘనంగా సోనియా గాంధీ జన్మదిన వేడుకలు

టీ మీడియా, డిసెంబర్ 9, ఖిల్లా ఘనపురం :

ఖిల్లా ఘనపురం మండల పార్టీ కార్యాలయంలో తెలంగాణ ఇచ్చిన తల్లి సోనియాగాంధీ 77వ పుట్టినరోజు సందర్భంగా కేక్ కట్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు విజయకుమార్ బెస్త నారాయణ, క్యామ వెంకటయ్య, వెంకట్రావు, సతీష్, బాలకృష్ణ రెడ్డి, గంజాయి రమేష్,గాండ్ల నరేందర్, క్యామరాజు, జన్ను మధు, బాలరాజు యాదవ్, కృష్ణయ్య యాదవ్, బండరి యాదయ్య, క్యామ బాలరాజు, లింగస్వామి, బాబు, డాక్టర్ నరేందర్, దేవన్న యాదవ్, అజీమ్, ముజాహిద్, గౌస్ పాషా, నరసింహారెడ్డి, ఇంతియాజ్, శరవంద, లచ్చిరెడ్డి, ఆగారం ప్రకాష్, ఆగారం కృష్ణయ్య, మైబు, కేశవ్, మరియు కాంగ్రెస్ ముఖ్య కార్యకర్తలు గ్రామ పెద్దలు పాల్గొనడం జరిగింది.

మహానందీశ్వరునికి దక్షిణావృత శంఖాభిషేకం

టీ మీడియా, డిసెంబర్ 9, మహానంది:

మహానంది పుణ్యక్షేత్రంలో శనివారం కార్తీక మాసం పురస్కరించుకొని తమిళనాడుకు చెందిన ధర్మశాస్తా కాశీయాత్రా కమిటీవారు 121 మందితో ప్రముఖ ఆగమపండితులు ఆరూరు శివం ఆధ్వర్యంలో అష్టోత్తర శత ధక్షిణావృత శంఖాభిషేకమును శ్రీ మహానందీశ్వర స్వామి వారికి అత్యంత వైభవంగా నిర్వహించారు. వీరికి ఆలయ ఈవో కాపు చంద్రశేఖర్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించి, తీర్థప్రసాదాలు అందజేశారు.

మహానందిలో కళా

ప్రతి ఇంటికి 6,000 సాయం

తమిళనాడు సిఎం స్టాలిన్

టీ మీడియా, డిసెంబర్ 9,చెన్నై :

తమిళనాడులో మిచౌంగ్ తుఫాను ప్రభావితమైన కుటుంబాలన్నింటికీ ఒక్కొక్కరికి 6,000 చొప్పున ఆర్థిక సాయాన్ని ముఖ్యమంత్రి ఎం.కె. స్టాలిన్ ప్రకటించారు. ఈ మొత్తాన్ని రేషన్ షాపుల ద్వారా అందచేయనున్నామని తెలిపారు. వరదల్లో ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబాలకు ఇచ్చే పరిహారాన్ని 4లక్షల నుండి 5 లక్షలకు పెంచారు. తుఫాను కారణంగా రాష్ట్రంలో దెబ్బతిన్న గుడిసెలను బాగు చేయడానికి 5,000 నుండి 8,000 ఇవ్వనున్నట్లు రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది. ఆహార పొట్లాలు, పాలపొడి, తాగునీటి సీసాలు, బ్రెడ్, బిస్కెట్లు తుఫాను ప్రభావిత ప్రాంతాలకు రాష్ట్ర ప్రభుత్వం అందజేస్తోందని ముఖ్యమంత్రి తెలిపారు. నీటి ఎద్దడి ఉన్న ప్రాంతాల్లో 25 వేల మందికి పైగా పారిశుధ్య కార్మికులు, విపత్తు నిర్వహణ బృందాలతో కలిసి యుద్ధప్రాతిపదికన పనిచేస్తున్నారని సీఎం చెప్పారు.

పంట నష్ట పరిహారం

33% కంటే ఎక్కువ దెబ్బతిన్న వరి పొలాలకు పరిహారం మొత్తాన్ని హెక్టారుకు ?13,500 నుండి ?17,000కి పెంచారు. ఎండిపోయిన పంటల నష్టపరిహారం హెక్టారుకు ?7,410 నుండి ?8,500కి పెంచబడింది. ఆవులు మరియు గేదెల కోల్పోయిన వారికి ?30,000 నుండి ?37,500 పెంచగా, మేకలు మరియు గొర్రెలను కోల్పోయిన వారికి ?3,000 నుండి ?4,000 పెంచారు. మత్స్యకారులకు, వలలతో సహా పూర్తిగా దెబ్బతిన్న పడవలకు పరిహారం ?32,000కి నుండి ?50,000కి పెంచారు. పాక్షికంగా దెబ్బతిన్న పడవలకు, మొత్తం ?10,000 నుండి ?15,000కి పెంచబడింది

సిఎంలను ప్రకటించడంలో బిజెపి జాప్యం చేస్తోంది

అశోక్ గెహ్లోట్ విమర్శ

టీ మీడియా, డిసెంబర్ 9, జైపూర్ : మూడు రాష్ట్రాల సిఎంలను ప్రకటించడంలో బిజెపి జాప్యం చేస్తోందని రాజస్తాన్ మాజీ సిఎం అశోక్ గెహ్లోట్ విమర్శించారు. ఇటీవల జరిగిన ఐదు రాష్ట్రాల ఎన్నికల్లో రాజస్థాన్‌లో కాంగ్రెస్ పార్టీ ఓటమిపాలైన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ ఓటమిపై శనివారం ఢిల్లీలో సమీక్షా సమావేశం జరగనుంది. ఈ సమావేశంలో గెహ్లోట్ పాల్గొనబోయేముందు ఆయన మీడియాతో మాట్లాడుతూ.. 'రాజస్థాన్‌లో బిజెపి కాకుండా.. కాంగ్రెస్ గెలిచి ఉంటే.. ఇప్పటివరకూ సిఎంని ప్రకటించకపోతే బిజెపి నేతలు మాపై అరుపులు, కేకలు వేసేవారు. బిజెపిలో క్రమశిక్షణ లేదు. వారం రోజులు గడుస్తున్నా.. మూడు రాష్ట్రాల్లో ఇప్పటివరకు సిఎంను ఎంపిక చేయలేదు. ఇదే పని మేం చేసి ఉంటే.. వారు మాపై ఎన్ని విమర్శలు చేసి ఉండేవాళ్లో తెలియదు. ఎన్నికల్లో వారు ఓట్లు పోలరైజ్ చేసి గెలిచారు. అయినా ఇప్పుడు కొత్తగా అధికారంలోకి వచ్చిన ప్రభుత్వానికి మా సహకారం ఉంటుంది.' అని గెహ్లోట్ అన్నారు. అలాగే 'గోగమేడి కేసులో నేను ఎన్ఐఎ విచారణకు అభ్యంతరం చెప్పలేదు. ఈ ఫైల్‌పై నేను సంతకం చేయలేదు. కొత్త సిఎం ఎన్ఐఎ ఫైల్‌పై సంతకం చేయాలి. సిఎం ఎంపికపై త్వరగా నిర్ణయం తీసుకోండి' అని ఆయన కోరారు.

కంటకాపల్లి రైల్వే ప్రమాదం మానవ తప్పిదమే..

కేంద్ర మంత్రి అశ్వనీ వైష్ణవ్

టీ మీడియా, డిసెంబర్ 9, విశాఖ :

మానవ తప్పిదం వల్లే కంటకాపల్లిలో ఘోర రైలు ప్రమాదం జరిగిందని కేంద్రమంత్రి అశ్వనీ వైష్ణవ్ కీలక వ్యాఖ్యలు చేశారు. సింహాచలం రైల్వేస్టేషన్ అభివృద్ధి పనులకు కేంద్ర రైల్వేశాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ శనివారం ప్రారంభించారు. అమృత్ భారత్ స్టేషన్ స్కీమ్‌లో రూ.20 కోట్లతో రైల్వే శాఖ సింహాచలం స్టేషన్ అభివృద్ధి పనులను చేపట్టింది. ఈ సందర్భంగా రైల్వే మంత్రి మాట్లాడుతూ.. విజయనగరం జిల్లా కంటకాపల్లి రైల్వే ప్రమాదం మానవ తప్పిదం వల్లే జరిగిందన్నారు. ఈ ఘటనపై ఇంకా విచారణ కొనసాగుతోందని తెలిపారు. త్వరలో మరికొన్ని వందే భారత్ రైలు

పట్టాలు ఎక్కనున్నాయని.. వారానికి ఒక వందే భారత్ రైలు నిర్మాణం జరుగుతోందన్నారు. రైల్వేలను రాజకీయాలతో ముడిపెట్టి చూడవొద్దని సూచించారు. ఆంధ్రప్రదేశ్‌లో రైల్వేల అభివృద్ధి కోసం 8 వేల 406 కోట్ల రూపాయలు ఖర్చు చేస్తున్నామన్నారు. తూర్పు కోస్తా రైల్వే జోన్ కార్యాలయం ఏర్పాటుకు భూమి కేటాయింపే ప్రధాన సమస్యగా మారిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చొరవ తీసుకుని భూమిని అప్పగిస్తే ఇవాళ్టి నుంచే పనులు ప్రారంభిస్తాం అని వెల్లడించారు. భూమి కేటాయింపు విషయంలో జాప్యం జరుగుతోందని.. రాష్ట్ర ప్రభుత్వం చొరవ తీసుకోవాలన్నారు. దేశంలో 5జీ మొబైల్ సర్వీసుల విస్తరణ చాలా వేగంగా జరుగుతోందని.. దీపావళి నాటికి బీఎస్ఎన్ఎల్ 5జీ సేవలు అందుబాటులోకి వస్తాయని తెలిపారు. నాలుగువేల నూతన సెల్ ఫోన్ టవర్లు ఏర్పాటవుతున్నాయని.. ఇందులో ఎక్కువ ఉత్తరాంధ్రలోనే నిర్మాణం జరుగుతున్నాయని తెలిపారు.

ఎంపీ డానిష్ అలీని పార్టీ నుంచి బహిష్కరించిన బీఎస్పీ

బాధితురాలిని దోషిగా చూడవద్దంటూ ప్లకార్డు మెడలో

టీ మీడియా, డిసెంబర్ 9, న్యూఢిల్లీ:

గత పార్లమెంట్ సమావేశాల సందర్భంగా బీజేపీ ఎంపీ రమేష్ బిధూరి నుంచి మతపరమైన దూషణలు ఎదుర్కొన్న బీఎస్పీ ఎంపీ డానిష్ అలీ ని ఆ పార్టీ బహిష్కరించింది. పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడినందుకు క్రమశిక్షణ చర్యలు తీసుకున్నట్లు మాయావతి నేతృత్వంలోని బీఎస్పీ పేర్కొంది. ఈ మేరకు శనివారం ఒక ప్రకటన విడుదల చేసింది. 'పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడకూడదని మీకు గతంలోనే స్పష్టంగా చెప్పాం. పార్టీ కోసం పని చేసే షరతుతో అమ్రోహా నుంచి టిక్కెట్ ఇచ్చాం. అయితే ఆ సమయంలో చేసిన వాగ్దానాలను మీరు మర్చిపోయారు. అందుకే

మిమ్మల్ని పార్టీ నుంచి సస్పెండ్ చేస్తున్నాం' అని అందులో పేర్కొంది. అయితే ఎంపీ డానిష్ అలీ సస్పెన్షన్‌కు నిర్దిష్ట కారణాన్ని వెల్లడించలేదు. ఈ ఏడాది సెప్టెంబర్‌లో చంద్రయాన్-3 మిషన్‌పై చర్చ సందర్భంగా బీజేపీ ఎంపీ రమేష్ బిధురి చేసిన వ్యాఖ్యలపై రాజకీయ దుమారం చెలరేగింది. ప్రధాని మోదీని కించపరిచే పదాలను ఉపయోగించారంటూ బీఎస్పీ ఎంపీ డానిష్ అలీని బీజేపీ ఎంపీలు లక్ష్యంగా చేసుకున్నారు. ఆయనపై అభ్యంతరకర వ్యాఖ్యలు చేయడంతో బీజేపీ ఎంపీ బిధురికి షోకాజ్ నోటీస్ జారీకి దారితీసింది. అయితే గురువారం లోక్‌సభ ప్రివిలేజెస్ కమిటీ సమావేశంలో అలీపై చేసిన అభ్యంతరకర వ్యాఖ్యలకు బీజేపీ ఎంపీ బిధురి విచారం వ్యక్తం చేశారు. మరోవైపు శుక్రవారం లోక్‌సభ నుంచి బహిష్కరించిన తృణమూల్ కాంగ్రెస్ (టీఎంసీ) నాయకురాలు మహువా మోయిత్రాకు న్యాయం చేయాలని బీఎస్పీ ఎంపీ డానిష్ అలీ డిమాండ్ చేశారు. బాధితురాలిని దోషిగా చూడవద్దంటూ రాసి ఉన్న ప్లకార్డు మెడలో వేసుకుని నిరసన తెలిపారు. అలాగే తనను దూషించిన బీజేపీ ఎంపీ బిధురిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సంఘటన నేపథ్యంలో ఆయనను బీఎస్పీ నుంచి తొలగించినట్లు తెలుస్తున్నది.

నేను ఏ పేపర్‌పైనా సంతకం చేయలేదు

కేంద్ర మంత్రి మీనాక్షి లేఖి

టీ మీడియా, డిసెంబర్ 9,న్యూఢిల్లీ : హమాస్ ఉగ్రవాద సంస్థగా ప్రకటించే ప్రశ్నతో కూడిన ఏ పేపర్‌పైనా తాను సంతకం చేయలేదని కేంద్ర మంత్రి మీనాక్షి లేఖి శనివారం స్పష్టం చేశారు. భారత్ హమాస్‌ని ఉగ్రవాద సంస్థగా ప్రకటించే యోచనలో ఉందా? అనే స్టార్ గుర్తు లేని ప్రశ్నతో కూడిన పేపర్‌పై లేఖి సమాధానం ఇచ్చినట్టుగా సోషల్‌మీడియలో వార్తలొచ్చాయి. ఈ వార్తలపై ప్రస్తుతం విదేశాంగ శాఖ సహాయ మంత్రిగా ఉన్న లేఖి స్పందించింది. సామాజిక మాధ్యమం ఎక్స్‌లో ఆమె పోస్టు చేశారు. 'ఈ అంశంపై విదేశాంగ మంత్రి స్పష్టత ఇస్తారు. ఇందులో

సాంకేతిక లోపం ఉన్నట్లు తెలుస్తోంది. మీకు తప్పుడు సమాచారం అందింది. ఈ ప్రశ్నతో ఉన్న ఏ పేపర్‌పై నేను సంతకం చేయలేదు.' అని ఆమె తన పోస్టులో పేర్కొన్నారు. ఈ పోస్టుకి విదేశాంగ శాఖ ఎస్. జైశంకర్, ప్రధాన మంత్రి కార్యాలయాన్ని ట్యాగ్ చేశారు. ఇక లేఖి స్పష్టతపై శివసేన (యుబిటి) ఎంపి ప్రియాంక చతుర్వేది స్పందించారు. 'ఆమె సంతకం ఫోర్జరి జరిగి ఉంటుందని ఆమె అనుకుంటున్నారా? ఇలా జరిగితే తీవ్ర స్థాయి నిబంధనల ఉల్లంఘనే. దీనిపై ఆమె నుంచి స్పష్టత వస్తే మేం సంతోషిస్తాం' అని అన్నారు. కాగా, హమాస్‌ని ఉగ్రవాద సంస్థగా ప్రకటించే ప్రతిపాదనలో ఉందా? అనే దానిపై కాంగ్రెస్ ఎంపి కుంబకుడి సుధాకరన్ ప్రశ్నించారు. ఈ నేపథ్యంలో హమాస్‌ని ఉగ్రవాద సంస్థగా ప్రకటించాలని ఇజ్రాయెల్ రాయబారి భారత్‌ను అభ్యర్థించారు. అయితే ఇజ్రాయెల్ రాయబారి అభ్యర్థనపై భారత్ ఇప్పటివరకూ ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు. హమాస్, ఇజ్రాయెల్ పోరు వల్ల పరిస్థితులు మరింత దిగజారుతుండడంపై ప్రధాని నరేంద్రమోడీ, విదేశాంగ మంత్రి జై శంకర్ ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సమస్యను కేవలం శాంతి యుత మార్గాల ద్వారానే పరిష్కరించుకోవాలని భారత్ పిలుపునిస్తోంది.

బీజేపీకి ఓటేసిందని మహిళను కొట్టిన భర్త-బావ

పిలిపించి ఓదార్చిన సీఎం

టీ మీడియా, డిసెంబర్ 9, సెహోర్:

బీజేపీకి ఓటు వేసినందుకు ముస్లిం మహిళపై కుటుంబ సభ్యులు దాడి చేసిన ఘటన మధ్యప్రదేశ్‌లోని సెహోర్ జిల్లాలో వెలుగు చూసింది. బాధితురాలి పేరు బీ.సమీనా. డిసెంబర్ 3న విడుదలైన ఫలితాల్లో బీజేపీ విజయం సాధించింది. అనంతరం డిసెంబర్ 4న ఆమె తమ కుటుంబంతో వేడుక చేసుకుంటోంది. ఇదే ఆమెను కష్టాల్లోకి నెట్టింది. ఆమె బీజేపీకి ఓటు వేసిందని ఆమె బావ జావేద్‌కు కోపం తెప్పించింది. దీంతో ఆమెను మొదట దుర్భాషలాడి, ఆపై కర్రతో కొట్టాడు. ఇక ఆయనకు మద్దతుగా భర్త కూడా చేరిపోయాడు. ఇద్దరూ కలిసి ఆమెను విపరీతంగా కొట్టారు. ఇది కూడా చదవండి: చిరంజీవితో సినిమా చేయడానికి నేను రెడీ.. యానిమల్ డైరెక్టర్ కామెంట్స్.. చిరు ఛాన్స్ ఇస్తాడా? విషయం తెలుసుకున్న మధ్యప్రదేశ్ సీఎం శివరాజ్ సింగ్.. తన కార్యాలయానికి సమీనాను పిలుపించుకుని కలిశారు. ఆమెకు శివరాజ్ సింగ్ స్వయంగా ఫోన్ చేసి రమ్మని చెప్పారు. మధ్యప్రదేశ్ ప్రభుత్వ లాడ్లీ బ్రాహ్మణ యోజన ద్వారా ప్రభావితమైన తర్వాత బీజేపీకి ఓటు వేసినట్లు సమీనా చెప్పింది. బాధితురాలు సెహోర్‌లోని బరే?దా హసన్ గ్రామానికి చెందింది. ఇక తనపై జరిగిన దాడి గురించి శుక్రవారం స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేసింది. నిందితుడైన సమీనా బావపై 294, 323, 506, 34 సెక్షన్ల కింద పోలీసులు కేసు నమోదు చేశారు.

వాకర్ సాయంతో కేసీఆర్ నడక

టీ మీడియా, డిసెంబర్ 9,హైదరాబాద్:

తెలంగాణ మాజీ సీఎం కేసీఆర్‌కు తీవ్ర గాయమైన విషయం తెలిసిందే. ఈ క్రమంలో కేసీఆర్ ఎడమ కాలికి యశోద ఆసుపత్రి వైద్యులు నిన్న హిప్ రిప్లేస్‌మెంట్ చేశారు. దీంతో, ఆయనకు దాదాపు ఎనిమిది వారాల విశ్రాంతి అవసరమని వైద్యులు తెలిపారు. మరోవైపు.. ఆపరేషన్ అనంతరం కేసీఆర్ ఆసుపత్రిలోనే విశ్రాంతి తీసుకుంటున్నారు. ఇక, కాలికి ఆపరేషన్ తర్వాత.. నడవడానికి కేసీఆర్ తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. వైద్యులు కేసీఆర్ దగ్గరే ఉండి.. వాకర్ సాయంతో

ఆయనను నడిపించే ప్రయత్నం చేస్తున్నారు. కాగా, దీనికి సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ఈ వీడియోపై నటుడు ప్రకాశ్‌రాజ్ స్పందించారు. కేసీఆర్‌ను మైక్ రాక్‌స్టార్ అంటూ కామెంట్స్ చేస్తూ వీడియోను ట్విట్టర్‌లో షేర్ చేశారు. ఇదిలా ఉండగా.. ఆపరేషన్ అనంతరం కేసీఆర్ ఆరోగ్యం నిలకడగానే ఉన్నట్టు వైద్యులు తెలిపారు